# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

ఆదివారం
హైదరాబాద్
23.02.2025

సంపుటి : 15 సంచిక: 166
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## మహా శివరాత్రికి 3 వేల స్పెషల్ బస్సులు

ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, వేములవాడకు 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది.

# తప్పుడు లెక్కలని.. తప్పుడు మాటలొద్దు



- రాష్ట్ర నేతలు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి
- మీ లెక్కలు తీసిన నేను మంచోడిని కాదా.. మీరు కూడా విలన్‌గా చూస్తే ఎలా?
- ఎక్కడ తప్పు జరిగిందో చెప్పండి.. మేము పారదర్శకంగా సర్వే చేశాం
- కులగణనను కాపాడుకోకపోతే బీసీలే నష్టపోతారు
- గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు.. బీసీల లెక్క తేలితే మాకేంటి
- అసెంబ్లీలో సర్వేకు చట్టబద్ధత కల్పించే వరకే నా బాధ్యత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**చట్టం , హైదరాబాద్:** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని, ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదు..**

'ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయి. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదు' అని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

# కూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్

- శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పనుల్లో భారీ ప్రమాదం
- దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పడిపోయిన పైకప్పు
- ఫస్ట్ షిఫ్ట్‌లో భాగంగా 50 మంది కార్మికులు సొరంగంలో పనులు
- 42 మంది బయటకు రాగా.. ముగ్గురికి తీవ్ర గాయాలు,
- 8 మంది లోపల చిక్కుకుపోయినట్లు సమాచారం
- టన్నెల్‌లోని రింగ్‌లు కిందపడి ప్రమాదం, నిలిచిన విద్యుత్ సరఫరా
- హెలికాప్టర్‌లో ఘటన స్థలానికి వెళ్లిన తెలంగాణ మంత్రులు, అధికారులు
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి.. ఘటనపై ప్రధాని మోదీ ఫోన్‌లో సీఎంతో ఆరా



**చట్టం , నాగర్ కర్నూల్:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర భారీ ప్రమాదం జరిగింది. దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పనులను ప్రారంభించింది. నాలుగు రోజుల క్రితం ఈ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం సమయంలో పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎడమగట్టు కాలువ టన్నెల్ ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు ఇవ్వడానికి ఈ ప్రాజెక్టు చేపట్టారు.

**ఒక్కసారిగా పైకప్పు కూలి మట్టిపెల్లలు..**

ఫస్ట్ షిఫ్ట్‌లో భాగంగా సుమారు 50 మంది కార్మికులు సొరంగంలో పనులు చేసేందుకు వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఒక్కసారిగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి కార్మికులపై పడ్డాయి. టన్నెల్ నుంచి 50 మంది కార్మికుల్లో 42 మంది బయటకు రాగా.. మిగతా 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పంజాబ్, జమ్మూ, యూపీ, జార్ఖండ్‌కు చెందిన కార్మికులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గురజీత్ సింగ్ (పంజాబ్), సన్నీత్‌సింగ్ (జమ్ముకశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన (యూపీ), సందీప్ (ఝార్ఖండ్), సంతోష్ (ఝార్ఖండ్), జట్కా హీరాన్ (ఝార్ఖండ్) గుర్తించారు. అయితే బోల్టులు ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్‌లు కూలాయి. మట్టిపెల్లలు విరిగిపడడంతో బురదలో కార్మికులు కూరుకుపోయారు. ఇప్పటి వరకు కార్మికుల ఆచూకీ లభ్యం కాలేదు. జనరేటర్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సొరంగ మార్గంలో దట్టమైన చీకటి, సహాయకచర్యలకు అంతరాయం నెలకొంది. సింగరేణి రెస్క్యూ టీం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

**కార్మికుల ఆచూకీ దొరకలేదు: మంత్రి ఉత్తమ్**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు చేరుకున్నారు. టన్నెల్ దగ్గర పరిస్థితిని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నకార్మికులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ బురదలో 8 మంది కార్మికులు కూరుకుపోయారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గల్లంతైన కార్మికులు పంజాబ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ చెందిన వారని అన్నారు. బోల్టులు ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్‌లు కూలాయని చెప్పారు. ఇప్పటి వరకు కార్మికుల ఆచూకీ దొరకలేదని అన్నారు. జనరేటర్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. సొరంగ మార్గంలో దట్టమైన చీకటి.

# ఆసీస్ చేతిలో ఇంగ్లాండ్ చిత్తు

- 5 వికెట్ల తేడాతో ప్రత్యర్థిపై ఘన విజయం
- కీలక ఆటగాళ్లు దూరమైనా కంగారూ జట్టు రికార్డు ఛేజింగ్
- ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలోనే కాదు ఐసీసీ టోర్నీల్లోనే ఇదే హైయ్యెస్ట్ ఛేజింగ్
- బెన్ డకెట్ (165) సెన్సేషనల్ సెంచరీ వృథా



**చట్టం , స్పోర్ట్స్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆస్ట్రేలియా పెను సంచలనం నమోదు చేసింది. కీలక ఆటగాళ్లు దూరమైనా టోర్నీలో తన తొలి మ్యాచ్‌లోనే కంగారూ జట్టు రికార్డు ఛేజింగ్ కంప్లీట్ చేసింది. శనివారం గడాఫీ స్టేడియంలో జోష్ ఇంగ్లిస్ (120 నాటౌట్) సెన్సేషనల్ సెంచరీతో ఆసీస్ 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. 352 ఛేజింగ్ ను 5 వికెట్లు కోల్పోయి 47.3 ఓవర్లలో కంప్లీట్ చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలోనే కాదు ఐసీసీ టోర్నీల్లోనే ఇదే హైయ్యెస్ట్ ఛేజింగ్. మొదట ఇంగ్లాండ్ 351/8 స్కోరు చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ తో మ్యాచ్ లో భారీ లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే ఆసీస్ కు దెబ్బ తగిలింది. ప్రమాదకర ఆటగాడు ట్రావిస్ హెడ్ (6)ను ఆర్చర్ త్వరగానే పెవిలియన్ చేర్చాడు. ఇక బుల్లెట్ లాంటి బంతులతో రెచ్చిపోయిన మార్క్ వుడ్.. కెప్టెన్ స్మిత్ (5) వికెట్ ను దక్కించుకున్నాడు. 27కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ ఆసీస్ కొండంత లక్ష్యాన్ని అందుకోవడం కష్టమేననిపించింది.

**గెలుపు దిశగా..**

ఛేదన ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన ఆసీస్ ను మొదట మాథ్యూ షార్ట్ (63), లబుషేన్ (47) ఆదుకున్నారు. మూడో వికెట్ కు 95 పరుగులు జోడించి ఇన్నింగ్స్ ను చక్కదిద్దారు. కానీ ఈ ఇద్దరిని స్వల్ప వ్యవధిలో ఔట్ చేసిన ఇంగ్లండ్ తిరిగి పోటీలోకి వచ్చేలా కనిపించింది. అయితే అలెక్స్ కేరీ (69)తో కలిసి జోష్ ఇంగ్లిస్ పోరాడాడు. ఇంగ్లండ్ బౌలర్లకు ఎదురొడ్డి నిలిచిన ఈ జంట అయిదో వికెట్ కు 146 పరుగులు జోడించారు.

**ఇంగ్లిస్ వదల్లేదు..**

ఇంగ్లిస్, కేరీ స్వేచ్ఛగా పరుగులు రాబట్టడంతో ఆసీస్ ఛేజింగ్ సాఫీగా సాగేలా కనిపించింది. కానీ బ్రైడెన్ కార్స్ కీలక సమయంలో కేరీని ఔట్ చేసి ఇంగ్లాండ్ ను ఆనందంలో ముంచెత్తాడు. కానీ ఇంగ్లిస్ వదల్లేదు. భారీ షాట్లతో మ్యాచ్ ను పూర్తిగా ఆసీస్ వైపు టర్న్ చేశాడు. సిక్సర్ తోనే సెంచరీ అందుకున్నాడు. మరో ఎండ్ లో మ్యాక్స్ వెల్ (32 నాటౌట్) కూడా చెలరేగడంతో కంగారూ జట్టు రికార్డు ఛేజింగ్ కంప్లీట్ చేసి విజేతగా నిలిచింది.

**ఇంగ్లాండ్ రికార్డు స్కోరు..**

మొదట ఇంగ్లాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. 351/8తో చరిత్ర తిరగరాసింది. ఓపెనర్ బెన్ డకెట్ (165) సెన్సేషనల్ సెంచరీతో సత్తాచాటాడు. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. రూట్ (68) హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఆసీస్ బౌలర్లలో బెన్ ద్వార్షియస్ మూడు.. ఆడం జంపా, లబుషేన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

# దొంగ నాటకాలు బంద్ చెయ్

- నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే
- అధికారం పోయినా కేటీఆర్ నీ అహంకారం పోలే
- నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడ్తరు
- నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నా గురించి మాట్లడ్తవా?
- ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి.. ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి
- నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు
- మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్
- మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే వారు సీఎంతో చర్చకు సిద్ధమన్న కేంద్రమంత్రి
- 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మోసాలు, అవినీతి, అక్రమాలు,
- 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చిద్దామని వ్యాఖ్య



**చట్టం , కరీంనగర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు హద్దుల్లో ఉంచి మాట్లాడుకోవాలి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. 'నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్‌గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు'అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. 'కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. నీలా అయ్య పేరు చెప్పి బతుకతలే'అంటూ కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'రాజకీయాల్లో నేనొక సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చాను' అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. 'మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్‌ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు'అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. 'కాంగ్రెస్‌కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు' అని కేటీఆర్‌కు కేంద్రహోంశాఖ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.


**సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా**

మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై చర్చకు తాను సిద్ధమని ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలిపారు. 'డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీపాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం.

# రాష్ట్రంలో తొలి బర్డ్‌ఫ్లూ కేసు

- యాదాద్రి భువనగిరి జిల్లాలో నమోదు
- చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్లఫామ్‌లో వెయ్యి కోళ్లు మృతి
- ఆ కోళ్ల శాంపిల్స్ టెస్ట్‌ల్లో పాజిటివ్‌గా తేలినట్లు గుర్తింపు

**చట్టం , హైదరాబాద్:** రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ గత కొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. అప్రమత్తమైన తెలంగాణ సర్కార్.. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. ఏపీ నుంచి వచ్చే కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ కోళ్లు చనిపోతున్నాయి. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రాష్ట్రంలో మొదటి బర్డ్ ఫ్లూ కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గత వారం రోజుల క్రితం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్లఫామ్‌లో దాదాపు వెయ్యి కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు కోళ్ల శాంపిల్‌స్‌ను టెస్ట్‌లకు పంపించారు. తాజాగా ఆ కోళ్ల మృతిపై రిపోర్ట్స్ వచ్చాయి. రిపోర్ట్‌స్‌లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన తొలి కేసు ఇదే. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నేలపట్ల గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గ్రామం నుంచి పది కిలోమీటర్ల పరిధిలో ఎవరూ కోళ్లను విక్రయించడానికి వీళ్లేదని ఆదేశాలు జారీ చేశారు.



# చర్చకు రమ్మనడం జోక్



**చట్టం , నిజామాబాద్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి విమర్శించారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.

**బీజేపీ వ్యతిరేకం కాదు..**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని, సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం కార్యాచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. బీజేపీని ఆదరించాలి. బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. రిజర్వేషన్‌లను స్వాగతిస్తాం. ముస్లింలను బీసీ జాబితాలో చేరిస్తే వ్యతిరేకిస్తాం.

## స్కూల్ తండాలో కలకలం....

- పురుగుల మందు తాగిన చిన్నారులు..



(చట్టం కామారెడ్డి ప్రతినిధి);జ్యూస్ అనుకుని ఇద్దరు చిన్నారులు శనివారంపురుగుల మందు తాగారు. రామారెడ్డి మండలం రెడ్డి పేట స్కూల్ తండాకు చెందిన గంగావత్ సంజన (9), గంగావత్ బిందు (7) పాఠశాల నుంచి ఇంటికి వచ్చారు. అయితే తల్లి దండ్రులు వ్యవసాయ పొలానికి వాడగా మిగిలిన పురుగుల మందు (టైగర్) ఇంట్లో ఉంచారు. అయితే మందు డబ్బాను చూసిన చిన్నారులు జ్యూస్ అనుకుని తాగేశారు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే చిన్నారులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుండి ఎల్లారెడ్డిపేట అశ్విని ఆస్పత్రికి తరలించారు. అక్కడ వీరు చికిత్స పొందుతున్నారు.

## అడ్లూరు సబ్ స్టేషన్ లో చెలరేగిన మంటలు...



(చట్టం కామారెడ్డి ప్రతినిధి); కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనిఅడ్లూర్ సబ్ స్టేషన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సబ్ స్టేషన్ లోని కెపాసిటర్ బ్యాంక్లో మంటలు వ్యాపించాయి. దీంతో ట్రాన్స్ ఫార్మర్ సెల్స్ పేలిపోయాయి. వెంటనే అప్రమత్తమైన సబ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సబ్ స్టేషన్ కు చేరుకుని మంటలను ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయమై ట్రాన్స్ కో ఎస్ఈ శ్రవణ్ కుమార్ ను వివరణ కోరగా.. సబ్ స్టేషన్ లో పెద్దగా ప్రమాదమేమీ జరగలేదని, సెల్స్ కొత్తవి అమర్చితే సరిపోతుందని, ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు

## రాజీ మార్గమే రాజా మార్గం

- ఫ్రీ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మార్చి 08న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 07 వరకు ఫ్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పి.నారాయణ బాబు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని జడ్జి తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని వారు అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి, డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణంలో ప్రజలు జీవించాలని వారు సూచించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జోరుగా ప్రచారం



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలంలో ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా జోరుగా ప్రచారం కొనసాగుతుంది.బిచ్కుంద పట్టణంలో ప్రచారం చేయడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి నరేందర్ రెడ్డి గారిని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రుల ఓటర్లను కోరడం జరిగింది. పట్టభద్రులతో ఎలక్షన్ గురించి మరియు అభివృద్ధి చెందుతున్న పథకాల దృష్ట్యా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్, బిచ్కుంద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాహిల్ రమేష్ షెట్కర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనలో జర్నలిస్టులకు చిన్న చూపు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి..
- కనీసం విలేకరుల సమావేశం నిర్వహించిని వైనం.
- ఇలా వచ్చారు అలా వెళ్లారు.

**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టభద్రుల బలం గలం ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆది లాబాద్, కరీంనగర్ పట్టభద్రులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా శనివారం జహీరాబాద్ పట్టణంలోని సిద్ది హోటల్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అస్సలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్నదా, లేక యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తు న్నదా అన్న కోణంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమానికి వెళ్లిన విలేకరులకు కనీస సమాచారం లేదు. ప్రత్యేక సమాచారం లేకుండా పోగా వెళ్లిన విలేకరులకు కూర్చోవడానికి కనీసం కుర్చీలు లేకుండా పోయాయి.అంతేకాకుండా కొందరు రిపోర్టర్ నిలబెట్టడంతో, సమావేశాన్ని బహిష్కరిద్దాం అనే గుసగుసలు కూడ సాగాయి. అంతేకాకుండా జర్నలిస్టులను చూసి చూడనట్లుగా అభ్యర్థి, మరియు ఎంపీ వెళ్లడం ఏమిటీ అని అవేదన చెందడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనమని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సమావేశంలో సమయపాలన పాటించకుండా దాదాపుగా రెండు గంటల ఆలస్యంగా సభ ప్రారంభమైనప్ప టికీ సహనంతో వేచి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు,యువజన నాయకుల, అదేవిధంగా జర్నలిస్టుల యొక్క మనోభావాలను దెబ్బతీస్తూ వారికి కనీసమైన విలువ ఇవ్వకుండా ప్రవర్తించిన తీరుతో జర్నలిస్టులు ఒకింత అసహనానికి గురయ్యారు.

## సమాజంలో విద్యార్థినీలు ధైర్యంగా నిలబడాలి

- మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఉమా హారతి




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలోని మహిళా శిశుసంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పది సంవత్సరాల వేడుకలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలలలో నియోజకవర్గం లెవెల్ లో విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం ప్రకారం కో కో మరియు కబడ్డీలో గెలుపొందిన విద్యార్థులకు వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని) శ్రీమతి ఉమా హారతి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దారూర్ కేజీబీవీ పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ (మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని) ఉమా హారతి హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని )ఉమా హారతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లోని ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్ని రంగాల్లో విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని తమ హక్కులను పొందుకొని జీవించాలని దృఢ సంకల్పంతో ప్రతి విద్యార్థి ఉండాలని అన్నారు, ఆత్మవిశ్వాసంతో విద్యార్థినిలు సమాజంలో ధైర్యంగా నిలబడాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడ చాలా ముఖ్యం అని అన్నారు' ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు మహిళా సాధికారత బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం వారిగా నిర్వహించారు. పరిగి నియోజకవర్గంలోని దోమ, కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మరియు బొమ్రాస్పేట్, తాండూర్ నియోజకవర్గంలోని యాలాల్, వికారాబాద్ నియోజకవర్గంలోని దారురు కేజీబీవీ పాఠశాలల్లో నిర్వహించారు.

# బలహీన వర్గాల హక్కుల కోసం గర్జించే మా సర్వే.!

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- బీసీ కుల గణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు – ప్రజలకు అవగాహన అవసరం.!
- ప్రతి నియోజకవర్గంలో బీసీ కుల గణనకు మద్దతుగా భారీ సదస్సులు
- సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి రజక సామాజిక వర్గ సమావేశంపై కీలక వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే శంకర్, బీసీ నేత సుదర్శన్ గౌడ్ కీలక చర్చలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే శంకర్, షాద్ నగర్ నియోజకవర్గ బీసీ నాయకుడు సుదర్శన్ గౌడ్ హాజరు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణలో సాహసోపేతమైన కుల గణన సర్వే బలహీన వర్గాల భావోద్వేగం అనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నేతలకు సూచించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాకు తెలిపారు. శనివారం ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ సంఘాల నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే శంకర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ లు తదితరులు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశ అనంతరం ఎమ్మెల్యే శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడారు.బీసీ కులగణన అన్ని వర్గాలు నియోజకవర్గ వ్యాప్తంగా బలపరచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి సూచించారని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే ఈ సమావేశాలకు అందరూ కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం రాజకీయాలకు అతీతంగా సహకరించాలని తెలిపారు.సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచినట్టుగా ఆయన పేర్కొన్నారు. బీసీల కోసం సర్వే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను కూడా ఒక సభ్యుడిగా ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం తల ఎత్తుకుని తిరిగే పని చేశానరన్నారు.. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి అందరికీ చెప్పాలని.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి స్వయంగా తెలిపారన్నారు. ఈ నివేదికను బలపరిచితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం సమావేశంలో తనకు కూడా రజక సంఘం సమావేశం గురించి నేరుగా ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదని, బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయని అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం అని తెలిపారు. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ప్రభుత్వం ఉంచిందని చరిత్రలో కులగణన సర్వే నిలిచిపోతుందని అన్నారు.

## మాతృ భాషను కాపాడుకుందాం

- తెలంగాణ సామాజిక రచయితల సంఘు రాష్ట్ర అధ్యక్షులు



**చట్టం :**మనిషిని, జంతువుల నుండి విడదీసింది భాషే.మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు చట్టం ప్రతినిధి తో వారు మాట్లాడుతూ అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మన మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారని అన్నారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన నిర్వహించాలని యునెస్కో 30వ సాధారణ మహాసభ (1999 నవంబరు 17న) ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని అప్పటి యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. బహు భాషల విధానాన్ని ప్రోత్సహించాలని, అది విశాల దృష్టిని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని యునెస్కో ప్రకటించింది.బంగ్లాదేశ్ ఒకప్పుడు పాకిస్థాన్ లో భాగంగా వుండేది.దానిని తూర్పు పాకిస్థాన్ అనేవారు.ఆ ప్రాంతంలో ప్రజలు మాట్లాడే భాషపై ఆంక్షలు విధించారు.దీనితోసాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు ఉద్యమం చేశారు. 1952 నుండి నాలుగేళ్ల పాటు ఈ పోరు ఉద్ధృతంగా సాగింది. ఈ ఉద్యమాన్ని అణచి వేసేందుకు పాక్ ప్రభుత్వం బల ప్రయోగం చేసింది. ఫిబ్రవరి 21న పోలీసులుతో కాల్పులు జరిపించింది. ఇందులో నెత్తురు ఏరులై పారింది. మాతృభాష పరిరక్షణ కోసం ఉద్యమించిన వారిలో నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు.చివరికి దిగివచ్చిన పాక్ సర్కారు.. 1956లో బెంగాలీ, ఉర్దూ భాషలను అధికార భాషలుగా గుర్తించింది.ప్రపంచ వ్యాప్తంగా సుమారు ఏడు వేల భాషలు ఉన్నాయి. అయితే కాలక్రమంలో కొన్ని భాషలు ఉనికిని కోల్పోతున్నాయి.మాతృభాష అంతరించి పోయే ప్రమాదాన్ని పసిగట్టిన యునెస్కో ప్రజల జాతీయ, పౌర, రాజకీయ, సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక హక్కుల్లో మాతృభాష అంతర్భాగమని స్పష్టం చేసింది. కనీసం 40 శాతం మంది పిల్లలు మాతృభాషను నేర్చుకోవడం మానేస్తే మాతృభాష ఉనికి కోల్పోయే ముప్పుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.దేశ భాషలందు తెలుగు లెస్స' అనిఅన్నారు శ్రీకృష్ణదేవరాయలు. తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయి. అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమైపోయింది. అందు వల్ల ఇంగ్లిష్ అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందింది అని అన్నారు అయితే ఈ ఇంగ్లిష్ భాష నేర్చుకోవడం ఒక అవసరం.అదే సమయంలో మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు.ఎగతాళి చేయకూడదు. కాబట్టి సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడుకోవడం, భావి తరాలవారికి దీన్ని అందించడం ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి బాధ్యత అని సతీష్ రెడ్డి అన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్



- రోగులకు అందుతున్న వైద్య సేవల గురుంచి అడిగి తెలుసుకున్న కమిషనర్

**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ జే. అజయ్ కుమార్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఆయన సమీక్షించారు. ముఖ్యంగా ఔట్ పేషంట్ విభాగం, ఇన్‌పేషంట్ విభాగం, ఫార్మసీ, ల్యాబ్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కమిషనర్ ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల స్థాయిని అడిగి తెలుసుకున్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను సమీక్షిస్తూ, అందిస్తున్న చికిత్సపై వారి అభిప్రాయాలను ఆయన కోరారు. వైద్య సదుపాయాలు, ఔషధాల లభ్యత, ల్యాబ్ పరీక్షల సౌకర్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కమిషనర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు. కమిషనర్ తన పర్యటన సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బందిని, వైద్యుల పనితీరును కూడా సమీక్షించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, సౌకర్యాలను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీ అనంతరం కమిషనర్ జే.అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వము కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో ఆట పాటలతో విద్య

**చండి అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే పరిశీలించిన సూపర్వైజర్ సంతోష**



**చట్టం, శివ్వంపేట :** అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఆట పాటల ద్వారా విద్య బోధన చేస్తామని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని చండి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసిసిఈ (ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) డే లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష మేడం మాట్లాడుతూ ప్రతి నెల నాలుగో శనివారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేర్పిన ఆటలు పాటలు, కథలకు, సంబంధించి ప్రగతి నివేదికను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు ఇస్తున్నామని చెప్పారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలో గల రెండు గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన సొంత డబ్బులతో పరీక్షా ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేసిన మాతృమూర్తి ఉదార స్వభావం ఇది. మండల పరిధిలోని పెద్దగొట్టి ముక్కుల. చిన్న గొట్టిముక్కల. గ్రామాలలోని పాఠశాలలో విద్యార్థులకు హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ ప్రాంతానికి చెందిన ముటుకుల పద్మావతి చేతులమీదుగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పద్మావతిని అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు పద్మావతి,ని ఘనంగా శాలువాతో సన్మానించారు. పద్మావతి, మాట్లాడుతూ పిల్లలందరూ మంచి విద్యా బోధనలు, పౌష్టిక ఆహారం తీసుకుని బోధనలో మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం(ఎంఈఓ) కే.బుచ్చా నాయక్,సయ్యద్ ఫహీ మున్నీసా, ఇందుమతి, శ్రీనివాస్ రావు, సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి, ఈశ్వరమ్మ, సత్యనారాయణ, నారాయణ గౌడ్, హెచ్ఎం. సురేష్, శ్రీహర్ష, జ్యోతి, శ్రీనివాస్, వసంత, నర్సింలు, అబ్దుల్ సామి తదితరులు ఉన్నారు.

## నాగూర్ల పరామర్శ



**చట్టం / పరకాల ;** అత్మకూర్ మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోరే రామారావు ఇటీవల మృతి చెందారు. కాగా ఆయన కుటుంబాన్ని ఆరె కుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తాల చందర్ రావు, ఆరె కుల సంఘ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, జిల్లా నాయకులు సిరిసే చందర్ రావు, ఆరె సంఘం ఆత్మకూర్ మండల అధ్యక్షులు గువ్వాటి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లకిడే హరీష్, మాజీ ఎంపిటిసి అధరసాని చందర్ రావు, మాజీ సర్పంచ్ మోరే సాంబశివరావు, టీఆరెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోరే మహేందర్, అరెంపి డాక్టర్ సోమేశ్వర్ రావు, అల్లాపురం మధుసూదనరావు, అదరసాని లాలాజీ, మోరే రాజేశ్వరావు, అరవింద్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాయన్ పల్లి లో బిజెపి అధ్యక్షులు సత్యనారాయణ ప్రచారం



**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి తాండ, చంద్రాన్ పల్లి గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షుడు సత్యనారాయణ నేతృత్వంలో ఇందల్వాయి, చందనపల్లి గ్రామాల్లో పట్టబద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఇంటింటిప్రచారంలో ఇంచార్జ్ గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అనంతరం లోలం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆలోచించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో బిజెపి రూరల్ గడ్డమీద జెండా ఎగరవేస్తుందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా ఇస్తానని పేద ప్రజలను మర్చిపోయిందని సత్యనారాయణ గుర్తు చేశారు. పేద ప్రజల కొరకు ఆలోచించే మన పీఎం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనం గెలిపించుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి అధ్యక్షులు m అశోక్, కన్నె రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, ముఠాంలో శేఖర్, బొబ్బి శేఖర్, కిషన్, వేషాల భగత్ సింగ్, సాయి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
23.02.2025


# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి

- **ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి**
- **ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**చట్టం రామగుండం కమిషనరేట్:** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి



చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఫిబ్రవరి 27న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వెంకటం పల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా వెంకటంపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించినందుకు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు భూమి పూజ కార్యక్రమం చేయించారు. ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో ఏడి. ఎండి కాజ మొహుముద్దీన్, ఏఈ. ఎం.రాజమోహన్, పంచాయతీ కార్యదర్శి బి మనిషా, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు వెలిశాల మల్లేశం, వెంకటం పల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చరీ ఫెడరేషన్ మీటింగ్ లో ఈగ సంజీవ రెడ్డి



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఢిల్లీలో జరుగుతున్నా అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా సమావేశములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు అయినా ఈగ సంజీవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశములో ఫెడరేషన్ అఫ్ ఇండియా అర్చరీ ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ బీజేపీ అధ్యక్షులు వీరేంద్ర సచ్ దేవ్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా, ఫెడరేషన్ అఫ్ ఇండియా కోశాధికారి డాక్టర్ జయిరీస్ పాల్, సహా కార్యదర్శి గుంగన్ అబ్రోల్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ పలు రాష్ట్రలా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తే చూస్తూ ఊరుకోం..

- **చదువుకునే రోజులు కాదు ఇవి, చదువుకొనే రోజులు**
- **ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**



**చట్టం రామగుండం కమిషనరేట్:** పెద్దపెల్లి జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ...... జిల్లాలో చదువుకునే రోజులు పోయి చదువుకొనే రోజులు వచ్చాయని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తున్నాయే తప్ప, విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తలేవని ఆయన అన్నారు. ఫీజులు త్వరగా చెల్లించాలని, చెల్లించని విద్యార్థులను తోటి స్నేహితుల ముందే నిలబెట్టి అవమానపరిచే విధంగా, మనస్థాపానికి గురయ్యే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఫీజులు త్వరగా చెల్లించకపోతే పరీక్షలు నిర్వహించమని,హాల్ టికెట్స్ ఇవ్వమని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ, విద్యను దూరం చేసే విధంగా చేస్తున్నారని ఆయన వాపోయారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీని, అవేమి పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తే చూస్తూ ఊరుకోమని, విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.
నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయాలి

## శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **ట్రైనీ పోలీసులతో ఎస్పీ కె.నారాయణ**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు.
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్IV ఫలితాల ద్వారా పోలీస్ శాఖలో నేరుగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు RBVRR తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో 6 వారాల "బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్" నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా, శనివారం 71 మంది ట్రైనీ జూనియర్ అసిస్టెంట్ అధికారులు DPO, వికారాబాద్‌ను సందర్శించి, DPOలోని ఏ సెక్షన్, పే సెక్షన్, బడ్జెట్ సెక్షన్, ప్రజా వినతుల పరిష్కార విధానాలు, వివిధ విభాగాల మధ్య సమన్వయం మొదలైన అంశాలపై అధికారులతో శిక్షణ పొందారు."బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్"కు వచ్చిన జూనియర్ అసిస్టెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో పరిపాలనా విభాగం కీలకమైనది. మీరు సాంకేతిక పరిజ్ఞానం, నూతన విధానాలను అవలంబించి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి. పోలీస్ శాఖలో సేవలు అందించేందుకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమర్థత ఎంతో ముఖ్యం. పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా, సత్వర సేవలు అందించేందుకు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రశాంతమైన వాతావరణంలో పనిచేసే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ట్రైనీలు తమకు కలిగిన సందేహాలను అధికారులతో చర్చించి, పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు, RBVRR DSP భాస్కర్, వికారాబాద్ AR DSP వీరేష్, బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప, పే సెక్షన్ సూపరింటెండెంట్ మీర్జా జావిద్ బేగ్, RI డేవిడ్ విజయ్ గారు, RSIలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా మిర్చీకాంపౌండ్ లోని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్ల సమావేశానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి వర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అసెంబ్లీ సభ పక్ష నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే ఓట్లు అడగాలని అన్నారు. నిరుద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని ఈ రోజు ఓట్లు అడగటానికి వస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు, హామీల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేసి ఊసరవెల్లిల రంగులు మారుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రాడ్యుయేటర్లు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. రేవంత్ బిజెపికి సవాల్ విసిరేటప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్, రామగుండము ఎరువుల ఫ్యాక్టరీ, సమ్మక్క సరళమ్మ యూనివర్సిటీ, ఇందూర్ జిల్లాకు పసుపు బోర్డుతో పాటు మొన్న జరిగిన కేంద్ర బడ్జెట్ లో కూడా అన్ని రాష్ట్రాలతో సమానంగా కేంద్రం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రేవంత్ విసిరిన సవాల్ కి బిజెపి నాయకులం సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన అవినీతి చిట్టా కూడా విప్పడానికి సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన, టీచర్ల పక్షాన గొంతెత్తే సత్తా బిజెపికె ఉందని, మేధావులు, విద్యావంతులు, డిగ్రీ పూర్తి చేసిన యువత ఆలోచన చేసి ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్క కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం "పోలీస్ దర్బార్"



**చట్టం రామగుండం కమీషనరేట్:** రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బంది, అధికారులకు రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశం లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమీషనరేట్ కి, తెలంగాణ పోలీస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ ట్యాప్‌లను వినియోగించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ప్రతి ఫ్లోర్ కు రెండు మంచి నీటి వాటర్ ట్యాప్ ల ఏర్పాటు**
- **త్రాగునీటికి వాటర్ ట్యాప్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**చట్టం రామగుండం కమిషనరేట్:** మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్ లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగునీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ధి చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, ఏ.ఓ.శ్రీనివాస్, అందరూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా రూరల్ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్ ఆదేశానుసారం రెండవ రోజు నూకలమర్రి గ్రామంలో పట్టభద్రుల దగ్గరికి వెళ్లి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రూరల్ మండలాధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామల్ల రాజు, సుమిత్, ప్రశాంత్, హరిచరణ్, రేఖబ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చట్టం నిజాంసాగర్ :** మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని గున్కుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డీని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డీ కోరారు. శనివారం ఎన్నికల ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈకార్యక్రమంలో నాగభూషణంగౌడ్, గంగి రమేష్, సాయగౌడ్, అంబర్సింగ్, మైపాల్, ఫాందు, నారాయణ, మహమ్మద్ నగర్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఏఐసిసి అధ్యక్షులు మౌలానా అబు కలాం ఆజాద్ వర్ధంతి



**చట్టం కోరుట్ల :** దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర పోరాట యోధులు, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు మౌలానా అబు కలాం ఆజాద్ వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జువ్వాడి భవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాడ్ల సత్యనారాయణ గౌడ్, ఏలేటి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సొగ్రాభి, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం, మాజీ కౌన్సిలర్ ఖయ్యుమ్, నజీబొద్దీన్, చిటిమెల్లి రంజిత్ గుప్తా, తెడ్డు విజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు ఆదర్శప్రాయం



**నవీపేట్ :** బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు ఆదర్శప్రాయామని జన్నెపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి.కవితఅన్నారు. శనివారం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్య శిబిరం నిర్వహణ ఇంచార్జ్ హనుమంతరావు తెలిపారు. వారిలో 20 మందికి కంటి సమస్యలు నిర్ధారణ అయినట్లు వైద్యులు డాక్టర్ అజయ్ వెల్లడించారు. కంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు డాక్టర్ వివరించారు. కంటి సమస్యలు ఉన్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి బోధన్ లయన్స్ క్లబ్ ఆసుపత్రికి సిఫారసు చేశారు. బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సేవలు అభినందనీయమని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ కంటి ఆసుపత్రి వారికి గ్రామ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పంచాయతీ కరోబర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ వీసా పై ఖతర్ కి పంపిస్తానని మోసం చేసిన మహిళా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు : ఇన్‌స్పెక్టర్ బి వీరప్రసాద్



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** షాత్రాజుపల్లికి చెందినటువంటి పొన్నాల కనుకయ్య, మొగిలి రామస్వామి అనే ఇద్దరు వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం అలియాస్ షేక్ ఫాతిమా అనే మహిళా మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద 1,15,000/ రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా, వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసిందని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు. ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి షేక్ ఫాతిమాని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోసపోయినటువంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ వారిని సంప్రదించగలరని ఆయన కోరారు.

## గోవూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని గోవుర్ గ్రామములో శనివారం రోజు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్ద తుగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు గ్రామ పట్టభద్రులను కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొత్తిమీర కార్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు పిట్ల శ్రీరాములు, హరి నారాయణ, మండల కిసాన్ కేత్ అధ్యక్షులు తోటరాజు, గోవూరు మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ విమల లింగయ్య, గోవూర్ సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హనుమంత్ రెడ్డి, వై గంగారాం, కే అశోక్, ఎడ్ల పోతారెడ్డి పాల్వంచ రామ్ రెడ్డి, పసుల సాయిలు, నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంగం ఎన్నిక... సన్మానించిన మాజీ ఎంపీపీ



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలం వట్టెంలా గ్రామం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా శీలం లింగారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా శీలం లింగారెడ్డిని, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బారాజు సుధాకర్ రెడ్డితోపాటు కార్యవర్గాన్ని మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసె శంకర్, నాయకులు గంగాసాగర్, వినోద్, తిరుపతిరెడ్డి, ఆనంద్, రెడ్డి సంక్షేమ సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక మేల



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక మేళా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు విద్యార్థులు ప్రదర్శించిన 30 ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ప్రాణాలికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అధికారులు బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లో పోలింగ్ బూతుల వద్ద పరిస్థితుల వివరాలను సేకరించాలని సూచించారు. మెదక్ జిల్లా లో 21 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని వాటికీ ఆయుధాలు కలిగిన 8 రూట్ మొబైల్ పార్టీలు విధులు నిర్వహిస్తాయని అన్నారు. అదేవిధంగా డీస్పీ ఆధ్వర్యంలో QRT లు, stricking ఫోర్స్ లు ,ఎల్లపుడు పోలింగ్ స్టేషన్స్ కు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. అదేవిదంగా 26 తేదీన జరగబోయే ఏడుపాయల వాన దుర్గామాత జాతర సందర్భంగా సూచనలు చేసారు. ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ డైవర్షన్ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఏడుపాయల ప్రాంగణంలోనే నిద్రిస్తారు కాబట్టి రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టి పార్టీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండ చూడాలని అన్నారు. స్నానపు ఘాట్ల వద్ద అతిఉత్సహంతో కొందరు లోతు ప్రదేశాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు కాబ్బటి వాళ్ళని హెచ్చరించి ప్రమాదాలను నివారించాలన్నారు. ఆకతాయిల చర్యలను నివారించడానికి షీ టీం బృందాలు మరియు మఫ్టి పార్టీలు ఎల్లప్పుడు నిఘా ఉంచాలి అని అన్నారు.

## నేడు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కు ఏర్పాట్లు పూర్తి

- ప్రిన్సిపాల్ సత్యకుమారి



**చట్టం కొల్చారం :** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఈనెల 23 (ఆదివారం) కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ సత్యకుమారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు 680 మందికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ప్యాడ్, హాల్ టిక్కెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్ కార్డు, పాసీ పోటీ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటల వరకు సెంటర్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కొరారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
- కామన్ మెన్యూ డైట్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలి
- మంథని మైనారిటీ బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చట్టం రామగుండం కమిషనరేట్:** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ... మైనారిటీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి , భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవలల దినోత్సవం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లిలో గల స్కాలర్స్ ఒలంపియాడ్ స్కూల్లో శనివారం రోజు ఘనంగా కవలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కవలల అండర్స్టాండింగ్, బిహేవియర్, వారి ఆలోచన సరళిని ట్విన్స్ బర్గ్ పౌరుల బృందం మొదటిసారిగా పరిశీలించి ట్విన్స్ డే ని ప్రారంభించారు. ఈ రోజు వారి యొక్క అనుభవాలు, సమాన పోలికలు, గుణాలు అన్నింటిని ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు వివరించారు. కవలలు ఏకరూప దుస్తులతో అలరించారు. ఈ సందర్భంగా వారి ఆలోచన లలోని సన్మానత్వాన్ని బహిర్గతం చేయడంతో ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టీ వేణు, ప్రిన్సిపాల్ ఓడ్డెన్న, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## పొచ్చర గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

- అనిల్ సార్ 4 వేల పెన్షన్ ఇయ్యరా.. అనిల్ తో అవ్వ ముచ్చట



**చట్టం, బోథ్ :** బోథ్ మండలంలోని పొచ్చర గ్రామంలో శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూరగాయలు అమ్మే వారితో ముచ్చటిస్తూ కాసేపు వారితో సరదాగా గడిపారు. పాటలు బాగున్నాయి అంటూ వారితో ముచ్చటించారు.

## ఆపదలో స్నేహ హస్తం...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలో భజరంగ్ అల్లం టీ పేరుతో హోటల్ నిర్వహించి ఎంతో హుందాగా బ్రతుకుతూ తనకి తోచిన సహాయం నలుగురికి చేస్తూ జీవించేవారు రాజు. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అయితే అనుకోని పరిస్థితుల్లో విధి వంచించడంతో బ్రెయిన్ ట్యూమర్ బారిన పడ్డారు దీంతో ఉన్నదంతా ఆయన వైద్యం కోసం ఖర్చు చేశారు కుటుంబ సభ్యులు. అయితే కొన్ని సంవత్సరాలుగా సంపాదన లేక మంచానికే పరిమితం కావడంతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారింది. ఈవిషయం తనతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన స్నేహితులకు తెలియడంతో వారు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నా కూడా తలా కొన్ని డబ్బులు సేకరించి మిత్రుడు రాజు కోసం 33 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో స్నేహితుడికి బాసటగా నిలిచి స్నేహ బంధం గొప్పదని చాటి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

# మట్టి దందా పైగా అటవీలో దందా

- చింతలపూడి కాలువ గట్టును పొట్టన పెట్టుకున్న వైసిపీ ధనుష్.
- కాగా తాను మనిషితో అటవీలో జామాయిల్, వెదురురు అక్రమ రవాణా.
- వైసిపీ హయం లో చింతలపూడి గట్టు త్రవ్వి కోట్ల రూపాయల అక్రమార్జన.
- చింతమనేని పై దాడిలో నిందుతుడి కొడుకు సాయి అక్రమ అటవీ దందా.
- కూటమి ప్రభుత్వం లో కూడా ఆగని ఇద్దరి ఆగడాలు.





**చట్టం. ఏలూరు ప్రతినిధి :** అధికారం ఉంది కదా అని ప్రజా ఉపయోగంగా ఉన్న కాలువ గట్టును పొట్టన పెట్టుకున్నాడు. ఆ పై ఆగకా ఎవ్వరు ప్రశ్నించని అధికారం నాది అంటూ రంకులేస్తూ టి. నర్సాపురం మండలం కి చెందిన ధనుష్ మట్టి దందా ను తేర లేపి కోట్ల రూపాయలు ను కొల్లగొట్టాడు. వైసిపీ పెద్దలు తన వెనక ఉన్నారంటు విర్రవేగి మత్తులో మాటలు తూలి మట్టి దందా సాగించాడు. పుష్కళంగా అందరికి నీటిని అందించే విధంగా అప్పటి టిడిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా భారీ నగదును బాధితులకు అందించి కాలువలు త్రవ్వి ఆ మట్టి ని గట్టుగా పోసి నీరు నిల్వ ఉంచే విధంగా చేస్తే ఆ గట్టు పై టి. నర్సాపురం మండలంకి చెందిన ధనుష్ కన్ను పడింది. పగలు రాత్రి తేడా లేకుండా జగనన్న కాలనీలు అని, అలాగే గ్రామాలలో గృహ నిర్మాణాలు ఇతర అవసరాలకు మట్టి అక్రమంగా త్రోలి అక్రమర్జన అర్జించినట్లు పలు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అలాగే ఇతనికి సమబందించిన వ్యక్తిని అటవీ శాఖలో పోస్టింగ్ ఇప్పించి అటవీలో ఉన్న వెదురు, జామయిల్ అక్రమంగా అమ్మే విధానాన్ని సాయి రూపంలో రూపొందించాడు. దీనితో అటవీ శాఖలో ఉన్న కలప దర్జాగా అమ్ముతున్నారు లక్షల రూపాయలను దోచుకున్నారు. ప్రస్తుతతం వీరు చేసిన దందా బయట పడటం తో పరుగులు పెడుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి వీరు చేసిన అక్రమాలపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారా లేక మమ అనిపిస్తరా వేచి చూడాలి మరి.

**వైసిపీ హయం లో ఇసుకాసురుడు ఈనె**

ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం మక్కినవారిగూడెం, అప్పలరాజుగూడెం, బండివారిగుండెం సహా మిగిలిన పంచాయతీల్లో ఇసుక మాఫియా వైసిపీ పెద్ద ఆధ్వర్యంలో ధనుష్ భారీగా సాగించారు. అప్పటి అధికారులను కళ్ళు గప్పి వేల ట్రక్కుల ఇసుకను అక్రమంగా తరలించినట్లు తెలుస్తోంది. దర్భాగూడెం రిజర్వ్ ఫారెస్ట్ బండివారిగూడెం రెవెన్యూ కి ఉన్న మధ్య కాలువలో తాను ఎమ్మెల్యే మనిషి ని అంటూ సంబంధిత అధికారులను సైతం బురిడీ కొట్టించి ఇతగాడు చేసిన వ్యవహారం అంతా ఇంతా కాదు. ఒక్క ఇసుక, మట్టే కాదు పేదలను వారి అవసరాలను ఆసరా గా తీసుకొని లక్షల రూపాయలు కొట్టేసాడని తెలుస్తోంది.

**మత్తు లో కూడా మనోడితో చిత్తే**

ఇతగాడు చేసే అక్రమాలు ఎవరైనా ప్రశ్నిస్తే పక్కన ఉన్న రౌడీ ముఖకి మత్తు పదార్థాలు సేవించి ఉజు కలిపి వారిపై రౌడీఇజం చూపించిన దాకలాలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ వైసిపీ ధనుష్ చేసిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ధనుష్ తో సాయి అటవీ అక్రమాలు**

ధనుష్ మట్టి ఇసుక అక్రమ రావణాలో దిట్టా అయితే సాయి మాత్రం అటవీ సంపదను అక్రమంగా తరలించడం లో సూత్రదారుడిగా తెలుస్తోంది. ఆ ఫారెస్ట్ బీటు కి తానే పై అధికారుని అంటూ చేసిన హడావుడి పలు గ్రామాల్లో రైతులు ఆగ్రహిస్తున్నారు. అటవీలో పోగాకు బ్యారన్లకు ఏర్పాటు చేసే బాజులు కు జామాయిల్ కడ్డీలు అలాగే వెదురు కలప ఆకారంగా మార్గం లో తరలించినట్లు ఆ బీటు కి చెందిన రైతులు చెప్పడం విశేషంగా ఉంది. ఇక్కడ నిరుద్యోగులుగా వేల మంది ఉంటే ఎక్కడో 70కిలోమీటర్ల లో ఉన్న వ్యక్తిని ఫారెస్ట్ ఎఫ్. డి. సి వాచార్ గా నియమించడం అలాగే అతని అవినీతి తాండవం చేయడం అద్దం పడుతోంది.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసిపి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో శనివారం రోజు ఏసిపి జె.వెంకటేశ్వరరెడ్డి, చేతుల మీదుగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ 2025 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వెలికితీస్తున్న ఎన్నో చేదు నిజాలు ఉన్నాయన్నారు. పనులలో పారదర్శకత ఎంతో ముఖ్యమని ఈ చట్టాన్ని సజీవంగా, చైతన్యవంతంగా చూస్తున్న హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు భుజంగం లింగం మాట్లాడుతూ, మొత్తం భారత దేశంలో, అవినీతి విలయ తాండవం చేస్తుందని, ప్రపంచంలోనే అవినీతిలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని ప్రజాస్వామ్యంలో, ప్రజలే రాజులని, అప్ నా పైసా, అప్నా ఇస్సాబ్, ప్రజల చేత, ప్రజల కొరకు, ఎన్నుకోబడిన, ప్రతినిధులే, ప్రభుత్వాలు కాబట్టి, ప్రభుత్వాలు ఏ పని చేసినా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రజలకు ప్రభుత్వాలు జవాబుదారీతనంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజలకు సూపరిపాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టానికి స్వతంత్రం వచ్చి 19సంవత్సరాలు గడిచిపోయిన ఇంకా కొంతమంది అధికారుల తీరు మారలేదన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సమాచార హక్కు చట్ట బోర్డులు ఇప్పటికీ లేవని సమాచారం కోరిన వారికి సరియైన సమాచారం కొంతమంది అధికారులు ఇవ్వలేకపోతున్నారన్నారు. కొంతమంది అధికారులుతప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన అన్నారు. పరిపాలన వ్యవస్థలో సమాచార చట్టం సూర్యకాంతి లాంటిదని ఆ సూర్యకిరణాల వేడికి అవినీతి అధికారులు మాడి మసైపోతారని అన్నారు. తినే ఆహారం త్రాగే నీరు పీల్చే గాలి కల్తీ అయిపోతున్నాయని భారతదేశంలోని పట్టణాల లో మన హైదరాబాద్ కల్తీలో మొదటి స్థానాన్ని ఆశ్రయించిందన్నారు. ప్రతి ఒక్కరూ కల్తీలపై ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే రామకృష్ణ గుప్త, జాయింట్ సెక్రెటరీ సాంబార్ గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ సాయికిరణ్ యాదవ్, ఆర్మూర్ డివిజన్ ప్రెసిడెంట్ సయ్యద్ సలీం, నిజామాబాద్ జిల్లా సలహాదారుడు ఖాజీ, ఆర్మూర్ మండల ప్రెసిడెంట్ జిల్లా రాజేందర్ గుప్తా, ఆర్మూర్ మండల వైస్ ప్రెసిడెంట్ కెనడా శ్రీనివాస్, ఆర్మూర్ మండల్ జనరల్ సెక్రెటరీ సాంబార్ విశ్వ ప్రసాద్, జక్కం రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడుస్తుంది

- విద్యను కార్పొరేటీరణ చేసిన సంస్థల అధినేతలు ఎమ్మెల్సీ గా గెలిస్తే విద్యా వ్యవస్థను ఎలా కాపాడుతారు?
- తనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుహాసిని



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడవడం తనను తీవ్రంగా కలిసి వేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్. సుహాసిని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు పువ్వులు ఆరు కాయలుగా పూర్తిగా డబ్బు ప్రవాహంతో కొనసాగుతున్నాయన్నారు. 30 సంవత్సరాల తన అనుభవంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాదాసీదాగా కొనసాగేవి కానీ ఇప్పుడు రాజకీయ రంగు పూలుముకున్నాయని ఆరోపించారు. విద్యను కార్పొరేటీకరణ చేసిన సంస్థల అధినేతలు ఎమ్మెల్సీగా గెలిచి విద్యా వ్యవస్థను ఎలా కాపాడగలుగుతారని ప్రశ్నించారు. ఉపాధ్యాయులందరికీ నగదు రహిత చికిత్సలు, ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక స్కీం ఉపాధ్యాయులకు అవసరం ఉందన్నారు. తనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థల అధినేత ప్రలోభాలకు గురి కాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

## సిద్దాపూర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారం



**చట్టం న్యూస్ మోస్రా /వర్ని :** నిజామాబాద్ జిల్లా వర్ని మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో పట్టా భద్రుల ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సిద్దాపూర్ తాండ ఎమ్మెల్సీ ఓటర్ల ను జవహర్ సింగ్ సూచించారు. భాస్కర్ రెడ్డి వీరాభిమాని, ఎక్స్ జడ్పిటిసి కుమారుడు, సిద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు బర్తావల్ గోపాల్, గోకల్ దాస్తాండా కైలాస్ మరియు జగదీష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## మహాయజ్ఞ మహోత్సవం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో శనివారం రోజు శ్రీ దుర్గాదేవి 24వ సంవత్సర మహాయజ్ఞ మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు




**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో భారతీయజనత పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజు తహసీల్దార్ కి బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతు మోస్రా మండలంలో గత ప్రభుత్వ హయాంలో 200డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సంక్షన్ కావడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఆ ఇండ్ల బిల్ చెల్లించకపోవడం అనేది సిగ్గు చేటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు ఎంతో మంది పేదవారు అప్పులు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకున్నారు. ఆ బిల్లు కోసం ఎదురు చూస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయిన కూడ ఈ ప్రభుత్వం గుడ్డిగా చూసి చూడనట్టు వ్యవరించడం అనేది విడ్డురం అని తెలియజేశారు. ఈ విషయంలో అధికారులకు ఎన్నో సార్లు భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో విన్నవించిన పట్టించుకోని వారు కరువయ్యారు అని తెలిపారు. అధికార పార్టీలో ఉన్న ఏమ్మెల్యే కూడ దీని గురించి స్పందించకపోవడం గమనాహారం ఇకనైనా లబ్ధిదారులకు తగిన బిల్లులు చెల్లించాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, జహీరాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సాయిలు, లింగం, హన్మగౌడ్, లచ్చన్న, లబ్ధిదారులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం, బోథ్:** సోనాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన 286వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ముందుగా బంజారా సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు చేసి భోగ్ సమర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను బంజారా సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంగా సోనాల ఏర్పడిన తర్వాత మొదటిసారి సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరగడం దానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదానంద్, ఉప సర్పంచ్ శంకర్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠం కు నంది అవార్డు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తేదీ 22/02/2025 రోజున బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గాయకుడిగా కళా రంగంలో తనదైన సేవలను అందిస్తున్నందుకు గాను గనమైన వైకుంఠం కి జాతీయ బంగారు నంది అవార్డు వరించినది. వైకుంఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోజంతు శాస్త్ర విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ నేషనల్ చైర్మన్. డాక్టర్. యూవీ రత్నం, మరియు జాతీయ కన్వీనర్, అవార్డు కమిటీ డైరెక్టర్, డాక్టర్. ధనాసి ఉషారాణి , తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ డాక్టర్. జగదీశ్వర్ రావు, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గనమైన వైకుంఠం ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సునీత, సిబ్బంది అభినందించారు.

# ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ - తిరిగి కోలుకునే అవకాశం ఉందా?

- ఓటర్ల విశ్వాసం - కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ తిరిగి నిలదొక్కుకోగలదా.?
- పునరుద్ధరణ లేకుంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమిటి?




**చట్టం, షాద్ నగర్ విశ్లేషణాత్మక రిపోర్టర్ దిర్షిణం శంకర్:** దేశవ్యాప్తంగా ప్రజాదరణ కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ కేవలం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదరణతో అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆదరణ కోల్పోవడం, హామీలను నెరవేర్చడంలో విఫలమవడం వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పలు హామీలను ప్రకటించింది. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఆర్థిక వనరులతో ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించింది.రైతు రుణమాఫీ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీని పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది.

**నిరుద్యోగ భృతి**

నెలకు 3,500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ హామీని కూడా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.ప్రతి మహిళకు నెలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం,గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందించడం,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రైతు భరోసా తో రైతులకు ఎకరాకు 15,000, రైతు కూలీలకు 12,000 ఆర్థిక సహాయం,ధాన్యం క్వింటాలుకు 500 రూపాయల బోనస్,గృహ జ్యోతితో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు పథకంతో ఇంటి నిర్మాణానికి 5 లక్షల సాయం,వృద్ధులకు పెన్షన్ నెలకు 4,000 రూపాయల పెన్షన్ పెంపు వంటివి నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే, ఈ హామీలను డిసెంబర్ 9, 2023 నాటికి నెరవేర్చుతామని ప్రకటించినప్పటికీ, కొన్ని మాత్రమే అమలుకు వచ్చాయి. మిగిలిన హామీల అమలులో జాప్యం జరుగుతోంది. దీంతో, బీఆర్ఎస్ పార్టీ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తరచూ గుర్తుచేస్తూ, వాటి అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇక, కాంగ్రెస్ పార్టీ నేతలు తమ హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే, హామీల అమలులో జాప్యం కారణంగా, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం తగ్గుతోంది. ప్రజలు, ముఖ్యంగా రైతులు, మహిళలు, వృద్ధులు తమకు వాగ్దానం చేసిన ప్రయోజనాలు అందకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆదరణ కోల్పోవడానికి ప్రధాన కారణాలుగా అనిపిస్తున్నాయి. మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనను రాష్ట్రానికి శాపంగా అభివర్ణిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందని ప్రకటిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమవడం, ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. ఈ పరిస్థితులు, రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఈ కారణం చేతనే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయారు. ప్రజల ఆదరణ కాంగ్రెస్ పార్టీకి తగ్గడానికి ప్రధాన కారణం. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని గమనించి వెంటనే ఇచ్చిన హామీలను అమలుపరిచి మాట నిలబెట్టుకుంటే మాత్రమే ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే అవకాశం ఉంది. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే ముందుగా ఈ పథకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి. లేనిచో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవచ్చు అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకనైనా పార్టీ పునః సమీక్ష చేసుకొని ప్రజా అవసరాల దృష్ట్యా పనిచేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

## విద్యుత్ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న జనగం శ్రీనివాస్



**చటం :శంకరపట్నం :** శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామానికి చెందిన జనగం శ్రీనివాస్, అనే రైతు ప్రభుత్వ విద్యుత్ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగానికి ఉచితంగా కరెంటును అందిస్తోంది. అయితే, శ్రీనివాస్ తన వ్యవసాయ బావి నుండి నీటిని కరీంనగర్ టు వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కు అమ్ముకుంటున్నాడని, దీని ద్వారా అతను నెలసరి పెద్ద మొత్తంలో డబ్బులు పొందుతున్నాడు.ఈ చర్య ప్రభుత్వ విద్యుత్ ఖజానాకు గండి కొడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మకండి...

- కేంద్ర మంత్రి బండి సంజయ్...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ;ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మకండి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారుకాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, దీంతో ఓటుకు రూ.10 వేల చొప్పున పంచాలని చూస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కామారెడ్డి లింగాపూర్ వద్ద గల బృందావన్ గార్డెన్లో శనివారం పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని అన్ని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు దొరకక కాంగ్రెస్ రోడ్డున వెళ్లే వారిని పట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. ఆయనకు సొంత ఎమ్మెల్యేల నుంచే మద్దతు కరువైందన్నారు. కేసీఆర్ ముఖం చూసి ఎవరూ ఓటేయరని టికెట్ తీసుకోవడానికి ఎవరు ముందుకు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు తదితరులు పాల్గొన్నారు

## దొంగతనం కేసులో ఒకరు అరెస్ట్..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి);** దొంగతనానికి పాల్పడిన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు.ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి.ఎల్లారెడ్డి మండలంలోని దేవునిపల్లి, కొట్టాల గ్రామాల్లో గత సంవత్సరం డిసెంబర్ నెల 16న అర్ధరాత్రి ఇండ్లలో తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మెదక్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్ ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే ఈ దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. ఇతని వద్ద నుంచి సుమారు 50 తులాల వెండి ఆభరణాలు స్వాధీన చేసుకున్నారు. నిందితున్ని కామారెడ్డి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై వివరించారు. ఈ దర్యాప్తుకు కృషి చేసిన ఎస్ఐకి సహకరించిన పోలీస్ కానిస్టేబుళ్లు ఇద్రిస్, వెంకటరమణ, ప్రసాద్ లను పై అధికారులు అభినందించారు.

## నేడు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష



**(చట్టం కామారెడ్డి ప్రతినిది)** ; ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష( 5వ తరగతి నుండి 9వ తరగతిలో ప్రవేశానికి )ను తెలంగాణ ప్రభుత్వం ఈనెల 23న ఆదివారం రోజున నిర్వహించనున్నట్లు.ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ,కామారెడ్డి డిస్ట్రిక్ట్ సమన్వయ అధికారి జీ నాగేశ్వర రావు శనివారం తెలిపారు.ఈ పరీక్ష రాయడానికి సిద్ధంగా ఉన్న విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకు రావాలని వారి వెంట హాల్ టికెట్ ,పరీక్ష ప్యాడ్,బ్లూ లేదా బ్లాక్ పెన్నులను తీసుకొని రావాలని సూచించారు. హాల్ టికెట్లలో ఏమైనా తప్పిదాలు ఉన్నట్లయితే విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్ లేదా ఆధార్ కార్డులను పరీక్ష కేంద్రానికి తీసుకొని వచ్చి ఇన్విజిలేటర్లకి చూపించాలని అన్నారు.

## ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



**(చట్టం కామారెడ్డి ప్రతి నిధి );** ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యమైన ఘటన తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెవిటి రేవతి రెండు రోజుల క్రితం ఎవరికి చెప్పకుండా ఇద్దరు పిల్లలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పలు చోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా కనిపిస్తే 9346430336, 6303506642 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు

## ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు...

- ప్రకృతిసిద్ధంగా లభించే కల్లునే సేవించాలి
- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం
- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హనికరమే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**చట్టం రామగుండం కమిషనరేట్:** తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రకృతి సిద్ధంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హనికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో అరువై పాకలు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు.ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## పట్టభద్రుల ఎన్నిక మన పాలనకునిలువుటద్దం



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా, మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖ, ముఖ్య అతిథులుగా పాల్గొని, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిపించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, "ఈ పట్టభద్రుల ఎన్నిక మన పాలనకు నిలువుటద్దం. విద్యావంతులైన పట్టభద్రులు ఎవరి కోసం ఓటేయాలో తెలుసు. నరేందర్ రెడ్డి విద్యావ్యవస్థలో అనుభవం కలిగిన వ్యక్తి. పేద పిల్లలకు సేవ చేసిన నేత. కాబట్టి ఈ ఎన్నికల్లో ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నియామకాలు, బదిలీలు, పదోన్నతులు అమలు చేసిందని పేర్కొన్నారు. పట్టభద్రులు కాంగ్రెస్ పాలనను అర్థం చేసుకుని నరేందర్ రెడ్డికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, "కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల డైట్ చార్జీలను పెంచిందని, త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రిని సకాలంలో తీసుకోవాలి..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి );** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది సకాలంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని ఎన్నికల మెటీరియల్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్‌సాంగ్వాన్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసిడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు రెండో దశ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ సిబ్బంది సకాలంలో ఎన్నికల సామాగ్రి తీసుకునేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని, ఎన్నికల సామాగ్రి సేకరించి పరిశీలించుకోవాలని తెలిపారు.ఎన్నికల విధులకు హాజరుకాని సిబ్బంది పై ఎన్నికల నియమావళి మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందికి ఏమైనా సందేహాలు, సమస్యలు, ఇబ్బందులు ఉంటే శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ సమయంలో బ్యాలెట్ బాక్స్ సీలింగ్ ప్రక్రియ ప్రాక్టికల్ గా నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పై మాస్టర్ శిక్షకులు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సన్మానం



**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మండలంలోని చౌదరి గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కమ్మదానం వినోద్ గౌడ్, బక్క లక్ష్మణ్, నానాజీపురం కృష్ణ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## అనాదల ఆకలి తీరుస్తున్న భైంసా ఫుడ్ బ్యాంక్

- సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు,ధాతలకు కృతజ్ఞతలు.
- ఆకలి చావులు నివారనే మా సంకల్పం.. మా అమ్మ నాన్న చైర్మన్ ఆంజనేయులు .



**చట్టం భైంసా:** ఆకలి చావులు నివారించాలానే సంకల్పంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన భైంసా ఫుడ్ బ్యాంక్ 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపకులు ఆంజనేయులు శనివారం నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండల కేంద్రములో 110 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. మానవసేవయే మాధవ సేవ అన్న చందగా గత నాలుగు సంవత్సరాల నుండి తమ ఫుడ్ బ్యాంక్ భైంసా, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్, నిర్మల్ పలు ప్రాంతాలలో పేద కుటుంబాలకు, బాదిత కుటుంబాలకు, బస్టాండ్, రైల్వే స్టేషన్, రోడ్డు మార్గం ఉన్న వారికి దుప్పట్లుతో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నదానం చేస్తున్నారు. అంతేకాకుండా షిరిడీలో సేవలు చేస్తూ ఎన్నో రాష్ట్ర జాతీయ అవార్డులు అందుకున్న ఆంజనేయులుకు పలువురు అభినందిస్తున్న మాట విధితమే. ఈ నేపథ్యంలో ఫుడ్ బ్యాంక్ భైంసా 4 వ వార్శికోత్సవం సందర్భంగా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ మా అమ్మ నాన్న ఫౌండేషన్ అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ..అన్నదానంఅనాథలకు నిరుపేదలకు, అభాగ్యులకు, మానసిక రోగులకు నిరంతరం అన్నదానం చేయాలని వారి ఆకలి తిర్చాలనే సంకల్పంతో ఉన్నామని అన్నారు. గత 4 నాలుగు సంవత్సరాలుగా దాదాపు 22 వేల మందికి అన్నదానం చేయడానికి నాకు ప్రోత్సహిస్తూ ,సహాయ సహకారాలు అందజేస్తున్నా మా కుటుంబ సభ్యులకు , నిరంతరం సహాయం అందజేస్తున్న దాతలకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఎవరైనా తమ పుట్టినరోజులు లేదా వర్ధంతి, శుభకార్యాలలో, తీర్థంగా పారేస్తున్న ఆహారాన్ని పోవుచేసి పెట్టండి నాకు సమాచారం అందించిన వెంటనే తీసుకెళ్లి పేద కుటుంబాలకు పంచుతానని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో స్పందిస్తున్న కొందరు కీర్తిశేషులు వారి జ్ఞాపకార్థం చరవాణి ద్వారా సమాచారాన్ని చేరదీసి ఎంతోమంది కొందరు డబ్బుల రూపంలో బియ్యం పప్పు లాంటి వస్తువుల రూపంలో కానీ అందించి ఆదుకుంటున్నారు అని పేర్కొన్నారు.

## రహదారి బాగయ్యేదెప్పుడు సారు...



**చట్టం నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ నుండి నారాయణఖేడ్ వెళ్లే రహదారి పై వాహన చోదకులు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఈ ప్రయాణంలో ఊర్లో నుండి వస్తున్నా మురికితో సాహసం చెయ్యక తప్పటం లేదని అంటున్నారు. తడ్కల్ కి సమీమాన ఉన్న స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు తల్లిదండ్రులు పొద్దున సాయంత్రం పాఠశాలకు తీసుకువెళ్లడం తీసుకురావడం నిరంతర ప్రకీయ కాగా ఉదయం పిల్లలకు తీసుకెళ్లే సమయంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు పిల్లలు తండ్రి అదుపుతప్పి కిందపడ్డారు. వాహన చోడకుడు చాకచక్యంగా వ్యవహరించడంతో పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇలాంటి నిత్యం జరుగుతూనే ఉంటాయని ప్రక్కన ఉన్న గ్రామలైన బాన్సువాడ, దామర్గిద్ద, మూర్కుంజల్, రానోల్ గ్రామస్తులు అంటున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు అంటున్నారు.

## ఆలయానికి స్టీల్ ప్లేట్ల వితరణ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ దొండి రమణ స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత భక్తులే కాకుండా పక్క ప్రాంతాలైన మెట్పల్లి, కోరుట్ల, నందిపేట్, డిచ్ పల్లి నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారన్నారు. చాలా ప్రాచీనమైన జంబి హనుమాన్ ఆలయం చాలా విశిష్టతతో కూడుకున్నదని భక్తులు కోరుకున్న కోర్కెలను తీర్చుతున్నందున భక్తులు చాలా దూర ప్రాంతాల నుండి ప్రతి శనివారం ఆలయానికి వచ్చి అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని అన్నారు. భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నందుకు ఆలయానికి సేవ చేసే అదృష్టం కలిగినందుకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తనను ఆలయ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక వర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, గోపి గౌడ్, నారాయణరెడ్డి లు భక్తులు పాల్గొన్నారు.


## ఓట్ల తొలగింపు పై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు..

- తెలంగాణ లెక్చరర్ల ఫోరం నాయకుడు డాక్టర్ బాలు ...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి );** టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనే ప్రైవేట్ లెక్చరర్ల ఓట్లను అక్రమంగా తొలగించారని తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు బాలు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోగస్ ఓటర్లు ఉన్నారని ఓ వ్యక్తి ఫిర్యాదు చేస్తే ఎలాంటి విచారణ చేయకుండానే జిల్లాలో 78 మంది ఓట్లను తొలగించారన్నారు. తుది జాబితా వచ్చాక తొలగించడం అన్యాయమన్నారు. వారికి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో లెక్చరర్ భీమాగౌడ్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి కి మద్దతుగా ఇంటింటికి ప్రచారం జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు ఇమ్రోజ్ ముమ్మరం చేశారు. నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి ని మద్దతుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు ఇమ్రోజ్ యూత్ నాయకులతో కలసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆద్నాన్ మహి,రాము రాథోడ్, సమీర్, సాయిలు, దుర్గేష్ యాదవ్, రవీందర్, చిరంజీవి, కిరణ్ కుమార్, ప్రేమ్ కుమార్, ఆదిప్, సమద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద ప్రమాదం.. కుప్పకూలిన పైకప్పు



**చట్టం నల్లగొండ:** సుదీర్ఘ విరామం తర్వాత పునఃప్రారంభమైన ఎస్ఎల్బీసీ టన్నెల్ (SLBC Tunnel) పనుల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. శనివారం ఉదయం ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా టన్నెల్ పైకప్పు 3 మీటర్ల మేర పడిపోయింది. దీంతో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించిన తోటి కార్మికులు హుటాహుటిన జెన్‌కో హాస్పిటల్‌కు తరలించారు. పోలీసుల సాహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## అడుగంటిన సాగరం.. తేలిన సుంకిశాల సొరంగం.. నీళ్లొదిలింది ఎవరికోసం?




**చట్టం హైదరాబాద్ :** సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ) : నాగార్జునసాగర్ పూర్తిగా నిండిన ప్రతి ఏడాది తెలంగాణలోని ఎడమ కాల్వ కింద వానకాలంతో పాటు యాసంగి పంటలకు పుష్కలమైన సాగునీరు అందుతుంది. హైదరాబాద్, ఇతర జిల్లాల తాగునీటికీ ఎలాంటి ఢోకా ఉండేది కాదు. కానీ ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సాగర్ జలాశయం ఎండిపోయే దుస్థితి ఎందుకు వచ్చింది? ఎడమ కాల్వతో పాటు ఏఎమ్మార్ ప్రాజెక్టు కింద సుమారు 9 లక్షల ఎకరాల్లోని యాసంగి పంటలకు డిసెంబరు 15, 2024 నుంచి ఫిబ్రవరి23, 2025 వరకు సాగునీరు అందిస్తామని తెలంగాణ నీటిపారుదల శాఖ సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలతో సహా అధికారికంగా పత్రికల్లో షెడ్యూలు విడుదల చేసింది. అంటే లక్షలాది మంది రైతులకు సాగునీటి భరోసాను రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ఇచ్చింది. మరిప్పుడు నాగార్జునసాగర్ నుంచి చివరి భూములదాకా యాసంగికి నీళ్లిచ్చే పరిస్థితి ఉన్నదా? సాగర్‌లో ఆ మేర నీటి నిల్వ ఉన్నదా? రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వం సాగర్ ఖాళీ అవుతుంటే మూణ్నెళుగా ఎందుకు మొద్దునిద్ర పోయింది? శ్రీశైలం, సాగర్ నుంచి ఏక్షణం ఎన్ని క్యూసెక్కులు తరలిపోతున్నాయనే వివరాలు ఇప్పుడు సామాన్యుడు సైతం ఆన్‌లైన్‌లో తెలుసుకునే సాంకేతిక వెసులుబాటు ఉన్నది.

## యూపీఐతో పీఎఫ్ సొమ్ము విత్‌డ్రా





**చట్టం న్యూఢిల్లీ:** యూపీఐ ద్వారా పీఎఫ్ సొమ్మును విత్‌డ్రా చేసుకునే కొత్త సదుపాయాన్ని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్ఓ) అందుబాటులోకి తీసుకురానున్నది. ఇందుకోసం నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)తో ఈపీఎఫ్ఓ చర్చలు జరుపుతున్నది. 23 నెలల్లో ఈ సదుపాయాన్ని ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈపీఎఫ్ఓ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటివరకు ఖాతాదారుల క్లెయిమ్ సెటిల్ అయిన తర్వాత బ్యాంకు అకౌంట్‌లకు డబ్బులు వచ్చేవి. దీనికి రెండు మూడు రోజులు పట్టేది. కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఫోన్‌పే, జీపే, పేటీఎం వంటి యూపీఐ ప్లాట్‌ఫామ్‌ల ఐడీకే పీఎఫ్ సొమ్ము వస్తుంది. దీంతో క్లెయిమ్ సెటిల్ అయిన వెంటనే ఖాతాదారులకు డబ్బులు అందుతాయి.

## ఎగ్జామ్‌కు ఒక్కరోజు ముందు గ్రూప్ 2 పరీక్ష వాయిదా!




**చట్టం;** ఏపీ గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా పడినట్లు తెలుస్తోంది.. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ అంటే.. ఆదివారం నాడు గ్రూప్ 2 పరీక్ష జరగాల్సి ఉంది. కానీ పరీక్షకు ఒక్క రోజు ముందు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 2 మెయిన్స్‌పై అభ్యర్థుల నుంచి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం కొద్దిరోజుల పాటు పరీక్షలను వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకి లేఖ రాసింది.రాష్ట్ర ప్రభుత్వం రాసిన లేఖ మేరకు రేపటి నుంచి జరగాల్సిన గ్రూప్ 2 మెయిన్స్‌ను ఏపీపీఎస్సీ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. రోస్టర్ తప్పులు సరిచేయకుండా పరీక్షల నిర్వహణపై అభ్యర్థులు కొద్దిరోజులుగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్ వచ్చే నెల 11వ తేదీన విచారణకు రానుంది. ఇదిలా ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షను కొద్దిరోజులు వాయిదా వేయడం మంచిదని ఏపీ ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే పరీక్షను వాయిదా వేయాలని ఏపీపీఎస్సీ సెక్రటరీకి లేఖ రాసింది.

## అలర్ట్.. ఆధార్‌లో మీ నంబర్, పేరు, అడ్రస్ ఎన్నిసార్లు మార్చుకోవచ్చో తెలుసా..




**చట్టం;** మీరు మీ ఆధార్ వివరాలను మార్పు చేసుకోవాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఆధార్ అప్‌డేట్ విషయంలో కొన్ని రూల్స్ పాటించాలి. లేదంటే మీ వివరాలు ఎప్పటికీ మారకుండా అలాగే ఉంటాయి. దీనికోసం ఏం చేయాలనే విషయాలను ఇక్కడ చూద్దాం.ప్రస్తుతం భారతీయులకు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా మారిపోయింది. అయితే దీనిని తీసుకుని పదేళ్లు దాటిన వారు సహా ఆధార్‌లో తప్పులు ఉన్న వారు కూడా సరిదిద్దుకోవాలని ఫ్రీ ఛాన్స్ ఇచ్చారు. గతంలో దీని గడువు డిసెంబర్ 14, 2024 వరకు ఉండగా, ఇటీవల జూన్ 14, 2025 వరకు పొడిగించారు. దీంతో మీ ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు జూన్ వరకు సమయం ఉంది.కానీ అప్‌డేట్ చేసుకునే విషయంలో మాత్రం కొన్ని తప్పులు చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆధార్ అడ్రస్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలను మార్పు చేసుకునే విషయంలో పరిమితి ఉందని చెబుతున్నారు. ఈ పరిమితి దాటితే మార్పు చేసుకునేందుకు మళ్లీ ఛాన్స్ ఉండదనిఅంటున్నారు.ఒకసారి మాత్రమేఈ క్రమంలో మీరు ఆధార్‌లో పేరును రెండుసార్లు మాత్రమే మార్చుకోవచ్చు. ఇక పుట్టిన తేదీని అయితే, ఒకసారి మాత్రమే మార్చుకునే ఛాన్సుంది. మరోవైపు ఆధార్ కార్డులో చిరునామాను ఎన్నిసార్లైనా మార్చుకోవచ్చు. మీరు మీ ఆధార్ అప్‌డేట్ చేసుకునే విషయంలో వీటిని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. లేదంటే తెలియకుండా మీరు డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఒకసారికి మించి మార్చుకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. ఈ మార్పులు కాకుండా ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో మరిన్ని మార్పులు అవసరమైతే, మీరు UIDAI ప్రాంతీయ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. వారు అనుమతి ఇస్తే మార్పు చేసుకోవచ్చు.ఇక ఫోటో మార్పు విషయానికి వస్తే, ఆధార్ కార్డులో ఫోటో మార్చుకోవడానికి, ఎటువంటి పరిమితి లేదు. కానీ సాధారణంగా దీనిని అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చు. అయితే ప్రతి మార్పునకు సరైన విధానాన్ని అనుసరించాలి. ఫోటోతో పాటు, మీరు మీ మొబైల్ నంబర్‌ను కూడా మీకు కావలసినన్ని సార్లు అప్‌డేట్ చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో మీరు బయోమెట్రిక్ వివరాలు (వేలిముద్రలు, ఐరిస్ స్కాన్), మొబైల్ నంబర్ అప్‌డేట్ కోసం మీ సమీపంలోని ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలి. మిగతా వివరాలను మీరు ఇంటి వద్దనే ఉండి ఆన్‌లైన్ ద్వారా ఈజీగా మార్చుకునే ఛాన్సుంది.

## బర్త్ డే యువతికి షాక్.. కేక్ కట్ చేయాలని చూడగా



**చట్టం;** ఓ యువతి తన పుట్టిన రోజు సందర్భంగా అందంగా ముస్తాబై వస్తుంది. బెలూన్లతో అలంకరించిన ప్రాంతంలో నిలబడి ఫొటోలకు ఫోజులు ఇస్తుంది. ఆ తర్వాత కేక్ చేతిలోకి తీసుకుని కెమెరాకు ఫోజులు ఇస్తుంటుంది. అయితే ఇంతలో ఎవరూ ఊహించని ఘటన చోటు చేసుకుంటుంది..కొన్నిసార్లు ఏదో చేయాలని చూస్తే.. చివరికి ఇంకేదో జరుగుతుంటుంది. అలాగే మరికొన్నిసార్లు సంతోషంగా ఉన్న సమయంలో సడన్‌గా షాకింగ్ ఘటనలు చోటు చేసుకుంటుంటాయి. ఇలాంటి షాకింగ్ ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. తాజాగా, ఓ యువతికి ఎదురైన షాకింగ్ అనుభవానికి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. పుట్టిన రోజు జరుపుకొంటున్న యువతి.. కేక్ కట్ చేయాలని చూడగా చివరికి ఏం జరిగిందో చూడండి..

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. అసమర్థ కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన కరువు



**చట్టం హైదరాబాద్:** ఇది కాలం తెచ్చిన కరువు కాదని, ముందు చూపులేని ముఖ్యమంత్రి చేతకాని తనం వల్ల వచ్చిన కరువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) విమర్శించారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరువని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి నెలలో ఎండలు బాగా రావడం వల్లే భూగర్భ జలాలు అడుగంటిపోయాయని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఏడాదికాలంగా ఎండబెట్టి.. రిజర్వాయర్లు పండబెట్టడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయని, కాంగ్రెస్ సర్కారు చేతకానితనం వల్ల ఏడాది కాలంలోనే భూగర్భజలాలు పాతాళానికి పడిపోయి సమైక్యరాష్ట్రం నాటి దుస్థితి నెలకొందని విమర్శించారు. వ్యవసాయరంగం గురించి కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల రాష్ట్రంలో 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కొదండరెడ్డి గారు.. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. ముందుచూపు లేని ముఖ్యమంత్రి.. చేతకానితనం వల్ల వచ్చిన కరువు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరువు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఏడాదికాలంగా ఎండబెట్టి.. రిజర్వాయర్లు పండబెట్టడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయన్నది వాస్తవం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు, కుంటలు నిండుకుండలను తలపించేలా నిర్వహణ చేయడం వల్లే తెలంగాణ వ్యాప్తంగా ఏనాడూ భూగర్భజలాలు పడిపోలేదు. కానీ కాంగ్రెస్ సర్కారు చేతకానితనం వల్ల ఏడాది కాలంలోనే భూగర్భజలాలు పాతాళానికి పడిపోయి సమైక్యరాష్ట్రం నాటి దుస్థితి నెలకొంది. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా ఉంటూ ఉన్న వాస్తవాలు చెప్పాల్సింది పోయి.. వాటిని కప్పిపుచ్చి ఫిబ్రవరిలోనే ఎండలు ముదరడం వల్ల భూగర్భజలాలు పడిపోయాయనడం దారుణం. కళ్ల ముందు ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక రైతులు విలవిలలాడుతుంటే.. బోర్లు వేసి ఆర్థికంగా నష్టపోవద్దని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకోవడం మరో విడ్డూరం.అసలు ఈ దుస్థితి ఎందుకు వచ్చిందో, దీని నుంచి గట్టేందుకు ఏం చేయాలో ఆలోచించకుండా పూర్తిగా చేతులెత్తేయడం అన్నదాతలను వంచించడమే. ఎండుతున్న పంటలను కాపాడాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను మరిచి, మా వల్ల కాదని కాదు.. మీరే కాపాడుకోండని జారుకోవడం క్షమించరాని నేరం. మీ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కరువు కాటకాలు రావడం సహజం అన్నట్టుగా మాట్లాడి, కాంగ్రెస్ సృష్టించిన ఈ సాగునీటి సంక్షోభం నుంచి తప్పించుకోలేరు. ఇప్పటికే వ్యవసాయరంగం గురించి కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల రాష్ట్రంలో 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ సర్కారు చేసిన మోసానికి రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక లక్షలాది మంది రైతులు అప్పులపాలై అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు పంటలకు సాగునీటి వసతి లేకపోవడంతో బోర్లు వేసినా చుక్కనీరు రాక మరింత ఆర్థికంగా చితికిపోతున్నారు.ఈ విపత్కర పరిస్థితుల్లో తీవ్ర నిరాశా నిస్పృహల్లో ఉన్న రాష్ట్ర రైతాంగంలో భరోసా నింపాల్సిన పాలకులే అస్త్రసన్యాసం చేసిన సందర్భం దేశ చరిత్రలోనే లేదు. పదేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యం చేసినందుకు రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి. రాజకీయ కక్షతో నిర్లక్ష్యం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే పూర్తిచేసి రివర్స్ పంపింగ్ ద్వారా యుద్ధప్రాతిపదికన రిజర్వాయర్లు, చెరువులు, కాల్వలు నింపి ఎండిపోయే దశలో ఉన్న పంటలను కాపాడాలి. లేకపోతే రాష్ట్ర రైతులు కాంగ్రెస్ పార్టీని, ఈ ముఖ్యమంత్రిని ఎప్పటికీ క్షమించరు.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఫాల్కన్ స్కామ్.. కేసు నమోదుచేసిన ఈడీ




**చట్టం హైదరాబాద్:** తమ కంపెనీలో డిపాజిట్లు పెడితే తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలు ఇస్తామంటూ నమ్మించి 6979 మందికి కుచ్చుటోపీ పెట్టిన ఫాల్కన్ స్కామ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదుచేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించింది. హైదరాబాద్ కేంద్రంగా సాగిన ఈ స్కాంలో దేశవ్యాప్తంగా రూ.1700 కోట్లు వసూలు చేసినట్లు గుర్తించారు. 22 షెల్ కంపెనీల ద్వారా ఆ డబ్బును విదేశాలకు మళ్లించినట్లు తేలింది. దుబాయ్, మలేషియా, సింగపూర్‌కు డబ్బు పంపినట్లు ఈడీ గుర్తించింది.ఒక్క హైదరాబాద్‌లోనే రూ.850 కోట్లు కుచ్చుటోపీ పెట్టినట్లు సైబరాబాద్ ఆర్థికనేరాల విభాగం గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో 19 మందిపై ఎఫ్ఐఆర్ నమోదుచేయగా, పవన్ కుమార్ ఓదెల, కావ్య నల్లూరి, అనంతను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితులైన ఫాల్క్ క్యాపిటల్ వెంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అమర్‌దీప్ కుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆర్యన్ సింగ్, సీఈవో యోగేందర్ సింగ్ దుబాయ్ పారిపోయారు. ఈ నేపథ్యంలో అమర్‌దీప్ కుమార్‌పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.కాగా, అమర్‌దీప్ కుమార్ 2021లో ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ సంస్థను స్థాపించాడు. ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశాడు. డిపాజిటర్లను ఆకర్షించేందుకు మొబైల్ అప్లికేషన్, వెబ్‌సైట్‌ను రూపొందించాడు. తాము అమెజాన్, బ్రిటానియా, గోద్రేజ్ వంటి పేరొందిన కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని నమ్మబలికారు. ఎవరైనా రూ.25వేల నుంచి రూ.9లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చని, ఏడాదికి 11 నుంచి 22 శాతం లాభం ఇస్తామని ప్రచారం చేశాడు. మొత్తం 6979 మంది డిపాజిటర్ల నుంచి రూ.1700 కోట్లు పెట్టుబడి రూపంలో వసూలు చేశాడు. వీటిని వివిధ రూపాల్లో 14 కంపెనీలలో పెట్టుబడులు పెట్టినట్టు తెలిపాడు. కానీ ఇందులో కొన్ని నకిలీ ఒప్పందాలుగా పోలీసులు తేల్చారు.కంపెనీ యజమానులు కొందరు డిపాజిటర్లకు రూ.850 కోట్లు తిరిగి చెల్లించగా ఇంకా రూ.850కోట్లు చెల్లించాల్సి ఉందని చెప్పారు. నిందితులపై గతంలోనూ మల్టీలెవల్ మార్కెటింగ్ కింద కేసులు నమోదైనట్టు పోలీసులు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఓదెల పవన్‌కుమార్, డైరెక్టర్‌గా పనిచేస్తున్న నెల్లూరి కావ్యను అరెస్టు చేశారు.

## డబుల్ బెడ్‌రూమ్ రాదు.. ఇందిరమ్మ ఇల్లు లేదు

- **స్థలం కొంతమందికే ఉందనే సాకుతో నగరాన్ని పక్కకు పెట్టిన సర్కార్**
- **కట్టించి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలంటున్న ప్రజలు**



**చట్టం సిటీ బ్యూరో:** ఇంటి స్థలం కొంతమందికే ఉందన్న సాకుతో తొలి విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో హైదరాబాద్‌ను కాంగ్రెస్ సర్కార్ పక్కకుపెట్టింది. కేసీఆర్ ప్రభుత్వం కట్టించిన లక్ష డబుల్ బెడ్ ఇండ్లలో ప్రజలకు పంపిణీ చేయగా ఇంకా దాదాపు 32 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నగరం నలుమూలలా ఉన్నాయి. వాటిని తమకు పంపిణీ చేయాలని పేద ప్రజలు కోరుతున్నారు. వాటిని పంచితే క్రెడిట్ అంతా కేసీఆర్‌కే వస్తుందనే అక్కసుతో నిరుపయోగంగా ఉంచుతూ నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆవేదన చెంతున్నారు. నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సిద్ధంగా ఉండగా.. ఎందుకు పంచడం లేదని నిలదీస్తున్నారు. ఖరీదైన ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజలు ధీమాగా బతకాలనే దృఢ సంకల్పంతో వందలాది కోట్ల రూపాయల విలువైన ప్రాంతాల్లో సకల సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. హైదరాబాద్ విశ్వ నగరంగా విస్తరిస్తుండటంతో శివారు ప్రాంతాల్లోని భూముల ధరలు కోట్లలోకి చేరాయి. ఆ ప్రాంతాల్లోనే నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని కేసీఆర్ సర్కార్ భావించింది. అందుకనుగుణంగా నగరం నలుమూలలా లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. వాటిలో దాదాపు 68 వేల ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇంకా సుమారు 32 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. కానీ వాటిని కాంగ్రెస్ సర్కార్ నిరుపయోగంగా ఉంచుతోంది. ఇందిరమ్మ ఇండ్ల పేరిట కొత్త పథకాన్ని తీసుకొచ్చి.. కోట్ల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పక్కకు పెట్టిందని నిరుపేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిరుపేదలకు సొంత స్థలం ఎలా సాధ్యం?**


శంకుస్థాపనలతో కాలయాపన చేసే బదులు సిద్ధంగా ఉన్న ఇండ్లను పంచితే నిరుపేదలకు ఉపయోగంగా ఉంటుందని అంటున్నారు. నగరంలో నివసించే పేదలకు సొంత స్థలం ఉండదనే అప్పటి కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం సొంత స్థలం ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెబుతున్నది. సొంత స్థలం ఉంటే పేదలమెలా అవుతామని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల పేరిట మోసం చేయకుండా సిద్ధంగా ఉన్న ఇండ్లను పంచాలని కోరుతున్నారు. నగర ప్రజలను దరఖాస్తుల పేరిట ఇబ్బందులకు గురిచేయకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటికే ఎంపికైన వారికి పంపిణీ చేసి.. మిగిలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు.

## వీసాల పేరుతో మోసాలు.. 51 మంది నుంచి రూ.2కోట్లకుపైగా వసూళ్లు




**చట్టం బెంగళూరు:** వీసాల పేరుతో రూ.కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివిధ దేశాలకు వెళ్లేందుకు వీసాలు సమకూరుస్తామని నమ్మించి 51మంది నుంచి రూ.2 కోట్లకు పైగా వసూళ్లు చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం కమిషనరేట్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన జనవరి 24న ఆగ్నేయ సీఈఎన్ పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు.

## ఇంటికి తాళం వేసి బయటకు వెళ్తున్నారా.. అయితే జాగ్రత్త..



**చట్టం సిద్దిపేట:** తెలంగాణలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరసగా చోరీలకు పాల్పడుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా సొమ్ము కాజేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో శుక్రవారం నాడు పట్టపగలే ఐదు గ్రామాల్లో దొంగతనాలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే అదే రోజు సిద్దిపేట జిల్లాలోనూ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. గజ్వేల్‌లో దొంగలు తమ చేతివాటం ప్రదర్శించారు. మాస్కులు ధరించిన కొంతమంది కేటుగాళ్లు ఆన్ లైన్ డెలివరీ స్టోర్ షెట్టర్ తాళాలు పగలకొట్టారు. సీసీ కెమెరా వైర్లు కత్తిరించి బీరువా, డెలివరీ వస్తువులు ఎత్తుకెళ్లారు. పట్టణ సమీపంలోని చెరువు వద్దకు బీరువా తీసుకెళ్లి ధ్వంసం చేశారు. అనంతరం అందులోని నగదు దోచుకెళ్లారు. షాపు యాజమాని ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రంగంలోకి దిగిన క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించే ప్రయత్నం చేస్తోంది.సూర్యాపేట జిల్లాలో ఇలా..కాగా, సూర్యాపేట జిల్లాలోని మూడు మండలాల్లో నిన్న (శుక్రవారం) పెద్దఎత్తున చోరీలు జరిగాయి. ద్విచక్రవాహనాలపై వచ్చిన దుండగులు ఏకంగా ఐదు గ్రామాల్లో దోపిడీలకు పాల్పడ్డారు. లక్షల సొత్తు, బంగారం, వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సోమగాని లక్ష్మి అనే అంగన్వాడీ టీచర్ ఇంట్లో రూ.50 వేలు, 17 గ్రాముల బంగారం, 10 తులాల వెండి పట్టీలు చోరీకి గురయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.2.10 లక్షలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. అలాగే గడ్డిపల్లి గ్రామానికి చెందిన కరణం నాగేశ్ కుటుంబం బంధువుల పెళ్లి కోసం పెనపహాడ్‌కు వెళ్లగా తాళాలు పగలకొట్టిన కేటుగాళ్లు రూ.1.76 విలువైన పసిడి ఆభరణాలు దోచుకెళ్లారు. అదే వీధిలో కోన శ్రీనయ్య ఇంటి తాళం బద్దలుకొట్టి రూ.36 వేలు స్వాహా చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరేడుచర్ల 5వ వార్డు నర్సయ్యగూడెంలో పేరం వెంకన్న, లింగమ్మ దంపతులు కూలి పనులకు వెళ్లగా మధ్యాహ్న సమయంలో ఇద్దరు దుండగులు పల్సర్ బైక్‌పై వచ్చి ఇంటి తాళాలు పగలకొట్టారు. అనంతరం 7.5 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. వీటి విలువ సుమారు రూ.6.50 లక్షలు ఉంటుందని బాధితులు చెప్పారు. పాలకవీడు మండలం గుడుగుంట్లపాలెం, కల్మెట్‌తండాలో గుండ్ర శ్రీనివాసరెడ్డి, బాణావత్ సైదా ఇళ్లలోనూ దుండగులు చేతివాటం ప్రదర్శించారు. శ్రీనివాసరెడి ఇంట్లో 12 తులాల వెండి, తులం బంగారం దోచుకెళ్లారు. బాణావత్ సైదా ఇంట్లో తులంన్నర బంగారం, రూ.60 వేలు అపహరించారు. ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు కేటుగాళ్లు చోరీకి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. అయితే సూర్యాపేట జిల్లాలో శుక్రవారం జరిగిన ఘటనల్లో మొత్తం రూ.13.65 లక్షల సొత్తు చోరీకి గురైందని జిల్లా పోలీసులు గుర్తించారు.

## ఐడియా సూపర్.. ఎకరం పంటకు ఐదు నిమిషాల్లో మందు పిచికారి..



**చట్టం చేవెళ్ల రూరల్ :** రైతులు పంట పొలాల్లో చీడ, పీడల నివారణకు పలు రకాల స్ప్రే డబ్బాలతో మందులను పిచికారి చేస్తూ.. కూలీల కొరతతో ఇబ్బదులు పడుతున్నారు. ఇందుకు భిన్నంగా ఓ రైతు వినూత్నంగా ఆలోచించి తన ట్రాక్టర్‌కు రూ. 3 లక్షలు కర్చు చేసి మందు పిచికారి చేసేలా స్ప్రే యంత్రాన్ని ఏర్పాటు యూట్యూబ్‌లో చూసి..శంకర్‌పల్లి మండల పరిధి సంకేపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి పంటలకు చీడ, పీడల నివారణకు పొలాల్లో మందులు స్ప్రే చేసేందుకు అతి తక్కువ సమయంలో పిచికారి చేసేందుకు యూట్యూబ్‌లో వీడియోలు చూసి తన ట్రాక్టర్‌కు మందు పిచికారి చేసే స్ప్రే యంత్రాన్ని ఏర్పాటు చేయించుకునేందుకు సిద్ధమయ్యాడు. గుంటూరులో రూ. 3 లక్షలు వెచ్చించి స్ప్రే యంత్రాన్ని ట్రాక్టర్‌కు ఫిట్టింగ్ చేయించాడు. కేవలం ఐదు నిమిషాల్లో ఒక ఎకరం పంటకు మందు పిచికారి చేయవచ్చని, కూలీల కొరతతో ఈ ఆలోచన వచ్చిందని రైతు సత్యానారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటగా ఈ ట్రాక్టర్ స్ప్రే యంత్రాన్ని ఏర్పాటు చేయించానని ఆయన పేర్కొన్నాడు.

## ఏడుపాయల ఏఈవోగా అవినీతి అధికారి.. చర్చనీయంగా సర్కార్ నిర్ణయం




**చట్టం పాపన్నపేట :** ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఏడుపాయల క్షేత్రానికి ఏఈవోగా అంజయ్యను నియమించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏడుపాయల క్షేత్రానికి నాణ్యమైన సేవలు అందిస్తాడంటూ అవినీతి మరకలు ఉన్న అధికారిని నియమించడం ఏంటని విమర్శలకు దారితీస్తోంది.తెలంగాణలోని ఏడుపాయల వనదుర్గభవానీ మాత ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ ఆలయానికి ఏఈవోగా అంజయ్యను నియమిస్తూ ఈ నెల 19వ తేదీన ఉత్తర్వులు జారీ అయ్యాయి. అంజయ్య రెండు సంవత్సరాల పాటు ఆలయ ఏఈవో పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతి నెల 25వేల వేతనం అందుతుందని చెప్పారు. ఈ ఉత్తర్వుల మేరకు శనివారం నాడు అంజయ్య విధుల్లో కూడా చేరారు. అయితే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఏడుపాయల ఏఈవోగా నియమించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.అంజయ్యపై గతంలో పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా (ఏఈవోగా ) పని చేసిన అంజయ్య.. ఈ సంవత్సరం జనవరి 31వ తేదీన పదవి విరమణ పొందారు. అంతకుముందు ఆయన కొమురవెల్లి మల్లన్న ఆలయంలో సూపరింటెండెంట్‌గా పని చేశారు. మల్లన్న ఆలయ సూపరింటెండెంట్‌గా పనిచేసే సమయంలో పదోన్నతి కోసం అంజయ్య నకిలీ డిగ్రీ సర్టిఫికెట్‌ను సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ధర్మశాల నిర్మాణం కోసం సేకరించిన నిధులను సైతం దుర్వినియోగం చేశారనే ప్రచారం జరిగింది. దీనిపై 2017లోనే అంజయ్యపై కేసు నమోదైంది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది.

8
@ChattamTV
ఆదివారం
23.02.2025

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి



**చట్టం, ములుగు ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్, కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు, కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె రవి, గండ్రత్ విజయాకర్, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

- **పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం , జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



**చట్టం /పరకాల ;** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి 58 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, సతీష్, శ్రీకాంత్, రమేష్, పోషాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బుర్ర సాగర్ కుటుంబాన్ని పరామర్శించిన చర్లపల్లి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ;** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని శనివారం రోజున ముల్కలపల్లి గ్రామానికి చెందిన బుర్ర రమేష్, ఇటీవల అనారోగ్య కారణాల వలన,మరణించాడు ఆయనకు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ కుటుంబ సభ్యులను, మృతుని భార్య మౌనిక, తల్లి రేణుక సోదరుడు, సాగర్, కుటుంబ, సభ్యులను పరామర్శించి భగవంతుడు ఆ కుటుంబాన్ని మనోధైర్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వెంకటేష్, మల్లన్న, రామకృష్ణ నాగరాజు నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి**



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా 300కు పైగా గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని వారి ఇంటి వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు జగ శంకరయ్య గౌడ్, జీతయ్య గారి కృష్ణ, అరికల సత్తయ్య, కుస్తీ శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం ఎన్నికలలో సీఐటీయూ జయకేతనం

- **సుగుణ పూడ్స్ కంపెనీలో ఎగిరిన ఎర్రజెండా**
- **రెండోసారి యూనియన్ ఎన్నికలలో భారీ విజయం**
- **బీఎంఎస్ పై 21 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు**
- **సంబరాలు చేసుకున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు**



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని శభాష్‌పల్లి శివారులోని సుగుణ పూడ్స్ కంపెనీలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో సీఐటీయూ మరోసారి జయకేతనం ఎగుర వేసింది. కార్మికుల పక్షన నిలబకి పోరాగిన ఎర్రజెంగా రెండోసారి సుగుణ కంపెనీలో ఎర్రజెండా రెపరేపలాడింది. కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలవగా అందులో సీఐటీయూ తరుపున పోటి చేసిన జే. మల్లిఖార్జున్ కు 39 ఓట్లు రాగా బీఎంఎస్ తరుపున పోటీ చేసిన మల్లేష్ కు 18 ఓట్లు రావడంతో 21 ఓట్ల భారీ మెజారిటీతో సీఐటీయూ విజయకేతనం ఎగురవేసింది. రెండోసారి యూనియన్ ఎన్నికలలో సీఐటీయూ తరుపున జే.మల్లిఖార్జున్ ఎన్నిక కావడంతో కార్మిక లోకం ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఎన్నికలలో గెలుపొందిన వెంటనే సుగుణ కంపెనీ ముందు కార్మికులు భారీ పటాకులు కాల్చుతూ ఎన్నికలలో గెలుపొందిన ముఖార్జున్ ను పూలవర్షంతో ముంచేత్తారు. సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కంపెనీ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికలలో ఎన్నికైన సందర్భంగా జే. మల్లిఖార్జున్ మాట్లాడుతూ మెరుగైన వేతన ఒప్పందం, కార్మికులను పర్మినెంట్ చేయుటకు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు,కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేయడం వల్లనే నేడు సుగుణ కంపెనీలో జరిగిన ఎన్నికలలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో సీఐటీయూకు భారీ విజయాన్ని అందించడం తనకేంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. భవిష్యత్ లో కూడ సుగుణ కంపెనీ కార్మికులకు సీఐటీయూ మరింత అండగా నిలబడి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. యూనియన్ లకు అతీతంగా, కార్మిక సంఘాలతో కలిసి ప్రతి కార్మికుని తరుపున పోరాడుతూ, కార్మికులందరికి మేలు జరిగే విదంగా ప్రతి నిత్యం కృషి చేస్తామని ఆయన అన్నారు. సీఐటీయూ తరుపున గుర్తింపు ఎన్నికలలో తనను గెలిపించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, సీఐటీయూ గెలుపు కంపెనీ కార్మికులకే అంకితమని, గుర్తింపు ఎన్నికలలో తన గెలుపునకు కృషి చేసిన కార్మికులకు, కార్మిక సంఘాల నాయకులకు పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సుగుణ పూడ్స్ కంపెనీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఏ.మల్లేశం, ప్రధానకార్యదర్శి యాదగిరి, కోశాధికారి వై.కుమార్, ఇంద్రేష్, శేఖర్, కల్లూరి రాజు, సాయిలు, షబ్బీర్, బిక్షపతి, భాస్కర్, మహేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ రవాణా శాఖలో రాజ్యమేలుతున్న అవినీతి

- **విధుల్లో అనధికార వ్యక్తులు అన్నింటా వారిదే పెత్తనం**



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఏజెంట్లు, అధికారుల కు నడుమ మధ్యవర్తిత్వం వారి ద్వారానే డబ్బు వసూళ్లు తెలిసినా పట్టించుకోని మెదక్ జిల్లా ఆర్టీఏ ఉన్నతాధికారులు లైసెన్సుల జారీ ఏజెంట్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక మెదక్ జిల్లా అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజ్ అధ్యక్షులు ఎంఎస్ఎఫ్ నాయకులు సంజీవులు, ప్రశాంత్, ప్రభాకర్, శేఖర్, నర్సింలు డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాల నుండి రవాణా శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది. పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రైవేట్ వ్యక్తులే అధికారులుగా చలామణి అవుతూ విధులు నిర్వర్తిస్తున్న తీరు విస్తుగొల్పుతోంది. వారి చేతుల్లోనే కీలక ఫైళ్లు, లాగిన్ ఐడీ, పాస్ వర్డ్స్ కూడా ఉండటం ఇందుకు నిదర్శం. రవాణా శాఖలో కొందరు అధికారులు బినామీ వ్యక్తులను నియమించుకుని వారి ద్వారానే ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు ఉన్నతమైన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. ఏళ్ల తరబడిగా ఈ అక్రమ లైసెన్స్ జారీ కొనసాగుతున్నప్ప టికీ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంపై కమిషన్ల కక్కృతి కారణంగానే జాప్యం జరుగుతుందని అన్నారు. ఆర్టీఏ బినామీ వారి కనుసన్నల్లోనే ఇదంతా ఇంత అవినీతి జరుగుతుంటే పట్టించకపోవడం కారణంగానే అనధికారికంగా బినామీ ఏజెంట్లు ఇచ్చే లైసెన్సుల ద్వారా నిరుద్యోగ జీవితాలు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్న జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదన్నారు. పూర్తిగా లైసెన్సుల ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలని ఇప్పటికైనా గుర్తుతెలియని వారు లైసెన్స్ కార్యకపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులతో విధులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇకనైనా యువత తన డ్రైవింగ్ లైసెన్స్ విధానాల పట్ల తెలుసుకోవాలన్నారు మెదక్ రవాణా శాఖ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా ద్వారా ఎన్ని సంస్కరణలు తీసుకువస్తున్నా అధికారుల లంచాల వసూళ్ల పనితీరు మారడం లేదన్నారు అవినీతిని అంతకంతకూ ప్రోత్సహించే కార్యాలయ సిబ్బందిని గుర్తించాలన్నారు ఇకనైనా బినామీ ఏజెంట్ల వ్యవస్థను నియంత్రించకుంటే నకిలీ లైసెన్సుల ను గుర్తించకుంటే ముందు ముందు ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్



**చట్టం/ హనుమకొండ;** నేడు నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా "మై భారత్" ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక దృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా, బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది" అని అన్నారు.ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోంది. ఇంకా, "భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వై.అశోక్ కుమార్




**చట్టం మెదక్ ప్రతినిధి :** నేటి సమాజంలో విద్య వంటి ప్రధాన అంశమును ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టి కొఠారి సూచనల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను విద్యాశాఖ కేటాయించి ప్రభుత్వ రంగంలోనే విద్యా వ్యవస్థను కొనసాగించాలని ఇందుకోసం ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకోసం పోరాడే ఉద్యమ బిడ్డ మెదక్ జిల్లా ముద్దుబిడ్డ వై అశోక్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ సంఘాలతో పాటు పలు ఉద్యమ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యమాలకు మద్దతు నుంచి ధన రాజకీయాలను ఓడించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వై అశోక్ ని కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ అభ్యర్థి వై అశోక్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు పిలుపునిచ్చారు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొనసాగుతూ కార్పొరేట్ విద్యా వ్యాపారాలను ముందుకు తీసుకెందుకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేరుతో పోటీ చేసి మీ ముందుకు వస్తున్న వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు అలాంటి వారి వల్ల ఉపాధ్యాయులకు గాని ప్రభుత్వ విద్యా సంస్థకు గాని ఎలాంటి ప్రయోజనం చేకూరాలని వీరి రాకతో ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేసే దిశగా మద్దతు తెలిపి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించేందుకు ముందుంటారు కాబట్టి వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు 35 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చైర్మన్గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వై అశోక్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని లాఖంపూర్ గ్రామ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తం నమూనాలని సేకరించి సి బి పి, హెచ్ బి టెస్టులు చేసారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ, విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పోషక విలువలు కలిగిన ఆహారని తినాలని ఉదయం పూట వ్యాయామం చేయాలనీ ఆరోగ్యం పట్లా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్. అడ్డిగ సంతోష్, MLHP వైష్ణవి, HM అశోక్ కుమార్, హాస్టల్ GNM కావేరి పాల్గొన్నారు.

## పరీక్షలు రాసే విద్యార్థులలో ఎగ్జామ్ అంక్సైటీ..

- **చందు సాబిన్ కార్,(కౌన్సెలింగ్ సైకాలజిస్ట్) ఆరిజిన్ కౌన్సెలింగ్ సెంటర్..**



**చట్టం /పరకాల ;** విద్యార్థులు సంవత్సరం చదివింది ఒక్కెత్తు ఐతే పరీక్షలు రాయడం ఇంకొ ఎత్తు, చదివినవి అన్ని జ్ఞాపకం ఉంటాయో లేదో అని విద్యార్థులు భయపడుతుంటారు. ఈ టెన్షన్ లో టాలెంట్ ఉన్న స్టూడెంట్ ఒక్కోసారి విఫలం కావడం జరుగుతుంది అని ఆరిజిన్ కౌన్సెలింగ్ సెంటర్ సైకాలజిస్ట్ చందు సాబిన్ కార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎగ్జామ్ సమయంలో టెన్షన్ ఎక్కువైనప్పుడు చేతులు, కాళ్ళు వణకడం, చెమటలు ఎక్కువగా పట్టడం కొన్ని సందర్భాల్లో కళ్ళు తిరిగి పడిపోవడం అవకాశం ఉంది. అందుకు పరీక్ష సమయంలో భయం, ఆందోళన, ఒత్తిడి, డిప్రెషన్ పోగొట్టుకోవచ్చు ఐతే వారి మానసిక ఆరోగ్యాన్ని సరిగ్గా ఉంచుకోవడానికి కొన్ని సూచనలు పాటించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతత సానుకూల వాతావరణాన్ని కల్పించాలి, దానితోపాటు పిల్లలు పరీక్షకు వెళ్ళేముందు మంచి సాత్విక ఆహారాన్ని తీసుకోవాలి, పరీక్ష హాల్ కు ఒక్క గంట ముందు వెళ్ళాలి, రివిజన్ టైం టేబుల్ని అనుసరించాలి మినిమం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి,సాయంత్రం ఒక అరగంట స్పోర్ట్స్ కి టైం కేటాయించాలి అని తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాల పనుల పరిశీలన



**చట్టం /పరకాల:** పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల సిఐ క్రాంతి కుమార్, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వినయ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, సీఐ మాట్లాడుతూ.. పరకాల పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో మరమ్మతులు మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు ఎలా ఉండాలో ప్రణాళిక సిద్దంచేసామన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చట్టం నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంగ్టి పాఠశాలలో చదువుకున్న 20042005 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత అందరు కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ప్రణాళిక చేసే తరుణం లో తమ బ్యాచ్ లో ఉన్న అందరు స్నేహితులు సమూహం ఏర్పాటు చేసుకోగా తమ బ్యాచ్ లో ఉన్న బోర్గి గ్రామానికి చెందిన పీరాజీ అనే స్నేహితుడు మరణించిన వార్త వాళ్లకు కలచి వేయగా బ్యాచ్ లో ఉన్న స్నేహితులు పీరాజీ ఇంటికి వెళ్లి పరామర్శించగా..ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని గ్రహించిన స్నేహితులు తక్షణ ఆర్థిక సహాయం కింద కింద ఆర్థిక సహాయం అతని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి వాళ్ళ దాతృత్వాన్ని చాటుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి



**భూపాల్ పల్లి చట్టం ప్రతినిధి :** విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని మహాముత్తారము మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. మహా ముత్తారం మండలంలోని దోబ్బలపాడు మాడల్ హైస్కూల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు అందించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మండల అభివృద్ధి అధికారీ శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ద్వితీయ సంవత్సర పరీక్షలను బాగా రాసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథి మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సివిల్స్ టార్గెట్ గా పెట్టుకొని తమకంటూ చదవాలని సమాజంలో గుర్తింపు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని తెలియజేశారు.ప్రముఖుల జీవిత చరిత్రలు అధ్యయనం చేయాలి అని అన్నారు. విద్యార్థులు కష్టపడి ద్వితీయ సంవత్సరంలో అధిక మార్పులు సాధించాలని పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com